Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 312 | హైదరాబాద్ | ఆదివారం | 28 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-




## ప్రత్యేక రాష్ట్రంలో పాలమూరుకు ఎక్కువ నష్టం జరిగింది: రేవంత్ రెడ్డి



**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై27:** ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నష్టం కంటే ప్రత్యేక రాష్ట్రంలో పాలమూరుకు ఎక్కువ నష్టం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పాలమూరు జిల్లా ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఏం పాపం చేశారని అడిగారు. 2009లో పాలమూరులో పోటీ చేస్తే మహబూబ్‌నగర్ ప్రజలు భుజాన పెట్టుకొని గెలిపించారని గుర్తు చేశారు. బడ్జెట్ పై చర్చ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడారు. రూ.20 లక్షల కోట్లు ఖర్చు చేసినా పాలమూరు ప్రాజెక్టులు ఎందుకు పూర్తికాలేదని ప్రశ్నించారు. చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి సిగ్గులేకుండా ఎలా మాట్లాడుతున్నారని బిఆర్‌ఎస్ నాయకులపై మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీ, కెసిఆర్ కిట్లపై విచారణకు సిద్ధమా? అని రేవంత్ సవాల్ విసిరారు.ఇప్పుడు కూడా బిఆర్‌ఎస్ నాయకులు ప్రజల్ని మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో అన్ని రంగాల్లో అవినీతే జరిగిందని, గొర్రెల స్కామ్, బతుకమ్మ చీరల్లోనూ అవినీతే బయటపడిందని విమర్శలు గుప్పించారు. సూరత్ నుంచి నాసిరకం చీరలు తెచ్చి పంచారని, గొల్లకురుమల పేరుతో వందల కోట్లు కొల్లగొట్టారని, ఇలాంటి తప్పుడు లెక్కలు చెబితేనే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌కు గుండా సున్నా వచ్చిందని చురకలంటించారు. రంగారెడ్డి జిల్లాలో వేల కోట్ల భూములు బిఆర్‌ఎస్ ప్రభుత్వం అమ్మిందని, కట్టడాల లెక్కలు హరీష్ రావు చెబుతున్నారని, అమ్మిన లెక్కలు ఎందుకు చెప్పడం లేదని రేవంత్ అడిగారు.



## కరెంట్ కోతలపై శాసనసభలో భట్టికి హరీశ్‌రావు సవాల్..


● తోక ముడిచిన రేవంత్ సర్కార్

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై27:** రాష్ట్రంలో కొనసాగుతున్న కరెంట్ కోతలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కడిగి పారేశారు. భట్టి విక్రమార్క, నేను ఇద్దరం కలిసి అసెంబ్లీ ముందట ఉన్న గన్‌పార్క్ వద్దకు వెళ్దాం.. బీఆర్‌ఎస్ పాలనలో కరెంట్ కోతలు లేకుండా మంచిగా ఉన్నదా? ఇప్పుడు మంచిగా ఉందా అని ప్రజలను అడుగుదాం.. దీని సిద్ధమా అని హరీశ్‌రావు శాసనసభలోనే సవాల్ విసిరారు. హరీశ్‌రావు సవాల్‌పై అధికారం పక్షం స్పందించకుండా రేవంత్ సర్కార్ తోక ముడిచింది. రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌పై సాధారణ చర్చ సందర్భంగా హరీశ్‌రావు ప్రభుత్వాన్ని

వివరాలు 2లో

## కాళేశ్వరం ప్రాజెక్టులో ఎత్తిపోతలు ప్రారంభం..

● నండి మేడారంలో 4, 6వ మోటార్లు ఆన్



**తెలంగాణ వీణ/పెద్దపల్లి,జూలై27:** కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ -2లో ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పరిధిలోని నంది మేడారం పంప్‌హౌస్‌లో అధికారులు మోటార్లు ఆన్ చేశారు. నంది మేడారంలో 4, 6వ మోటార్లను ఆన్ చేసినట్లు అధికారులు తెలిపారు. సాయంత్రం వరకు మరో 3 పంపులు ఆన్ చేసే అవకాశం ఉంది. గాయత్రి పంప్ హౌస్‌కు 6,240 క్యూసెక్కుల నీరు ఎత్తిపోస్తున్నారు. గాయత్రి పంప్‌హౌస్ నుంచి మిడ్ మానేరుకు జలాలు తరలిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ స్టేట్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని కేటీఆర్ చెప్పిన సంగతి తెలిసిందే. కాలంతో పోటీ పడుతూ దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయనంత వేగంగా కేసీఆర్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మించిందని గుర్తుచేశారు. తెలంగాణలో మళ్లీ కరువు అనే మాట వినపడకూడదనే కేసీఆర్ ముందుచూపు, అఖండమైన సంకల్పబలం, దైవబలంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించుకున్నామని చెప్పారు. కాళేశ్వరం కామధేనువు, కల్పతరువు లాంటి ప్రాజెక్టు అని కొనియాడారు. వంద విభాగాలు ఉండే కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక చిన్న సంఘటన పట్టుకుని మేడిగడ్డలో జరిగిన దానిని భూతద్దంలో చూపించి మొత్తం ప్రాజెక్టును బద్నాం చేసి, రాజకీయంగా ప్రయోజనం పొందాలని చూశారని మండిపడ్డారు. ఇప్పుడు ఎన్నికలు అయిపోయాయని, అనవసరంగా రాజకీయ రచ్చ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం కలిసికట్టుగా పనిచేద్దామని కోరారు. అన్నారం, సుందిళ్లలో గ్రౌటింగ్ చేశారా? అని అధికారులును అడిగితే రెగ్యులర్‌గా జరిగేవేనని, ఎలాంటి ఇబ్బందులు లేవని తమతో చెప్పారని కేటీఆర్ వివరించారు.

## రాష్ట్రాన్ని బిఆర్ఎస్ దివాలా



● గాడిలో పెడుతున్నాం.. కెసిఆర్ సభకు వొచ్చి ఉంటే సాక్ష్యాలతో సమాధానం చెప్పేవాళ్లం ● ఎంత దొరికితే అంత దోచుకోవడమే మీ ఆలోచన ● అక్కడ రాహుల్ గాంధీని చూపించిన దానికంటే ఎక్కువగా ఇక్కడ మిమ్మల్ని చూపిస్తున్నాం

● ఎంఎల్‌ఏ హరీష్ రావు వ్యాఖ్యలపై మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు ధీటైన జవాబు

● బడ్జెట్‌పై అసెంబ్లీలో వాడీవేడి చర్చ

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై27:** గత పదేళ్ల బిఆర్‌ఎస్ సాలనలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారశ్రీతీ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అస్తవ్యస్థంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను తాము ఇప్పుడిప్పుడే దారికి తెస్తున్నామని అన్నారు. తాము రాష్ట్రాన్ని బాగు చేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని..బీఆర్‌ఎస్ నేతలకు అది కంటగింపుగా ఉందన్నారు. వారిలాగా తాము వివిధ మార్గాల్లో నిధులు మళ్లించడం లేదని బీఆర్‌ఎస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అసెంబ్లీలో శనివారం బడ్జెట్‌పై రసవత్తర చర్చ నడిచింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మొదలు..గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పాలసీల్లో జరిగిన అవకతవకలపై చర్చ వాడీవేడీగా జరిగింది. ఈ సందర్భంగా ఒకవైపు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మరోవైపు సీఎం, మంత్రులు మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణలతో సభ దద్దరిల్లింది.బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైన తరువాత అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు తమ ప్రభుత్వ ఘనతను వివరిస్తుండగా..విపక్షం నుంచి హరీష్ రావు తనదైన శైలిలో ప్రభుత్వంలోని లోపాలను, తప్పులను ఎత్తి చూపారు. సభలో బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రసంగిస్తూ..శనివారం ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు వొస్తారని భావించామని, ఆయన వొస్తే అన్నింటికీ సమాధానం చెబుదాం అనుకున్నామని..కానీ ఆయన సభకు రాలేదని అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ ఆదాయాన్ని ఒకే కుటుంబం చేతిలో పెట్టారని ఆరోపించారు. ఎక్సైజ్‌పై హరీష్ రావు వ్యాఖ్యలకు భట్టి కౌంటర్ ఇస్తూ..గత ఏడాదే వైన్ షాపులు వేలం వేశామని హరీష్ రావు అంటున్నారని, ఈ సంవత్సరం పెట్టాల్సిన యాక్షన్ గత ఏడాదే ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. ఎంత దొరికితే అంత దోచుకోవడమే వారి ఆలోచన అని దుయ్యబట్టారు.టానిక్ లాంటి షాపులకు అనుమతి ఇచ్చి ఆదాయాన్ని ఒకే కుటుంబ సభ్యుల చేతికి మళ్లించారని, తాము అలా కానివ్వమని హరీష్ రావుకు మంత్రి భట్టి కౌంటర్ ఇచ్చారు. తాను అసెంబ్లీలో మాట్లాడేటప్పుడు టీవీలో చూపించడం లేదని, హరీష్ రావు చేసిన తదితర ఆరోపణలకు స్పీకర్, మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. తాము లోక్ సభలో రాహుల్ గాంధీని చూపించిన దాని కంటే పదిరెట్లు

వివరాలు 2లో

## ఒలింపిక్స్‌లో దేశం గర్వించేలా మెడల్స్ తీసుకురండి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




2లో

## కేంద్ర బడ్జెట్‌లో హైదరాబాద్ మెట్రోకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు:కేటీఆర్



2లో

## తెలంగాణలోని 13 మంది డీఎస్పీలకు పదోన్నతులు




2లో

## శ్రీశైలం జలాశయానికి పోటెత్తిన వరద..

## శ్రీపాద ఎల్లంపల్లి, సింగూరు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు....



**తెలంగాణ వీణ/పెద్దపల్లి,జులై27:** ఎగువన భారీ వర్షాలు కురవడంతో పాటు ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు పడుతుండడంతో వాగులు, వంకలు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. కడెం ప్రాజెక్టు, పరివాహక ప్రాంతాల నుంచి భారీగా వరద వస్తోంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 20.17 టిఎంసిలుండగా ప్రస్తుతం నీటి నిల్వ 16.91 టిఎంసిలుగా ఉంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 14,349 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 331 క్యూసెక్కులు ఉంది.సంగారెడ్డి జిల్లాలో సింగూరు ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం ప్రవహిస్తోంది. సింగూరు ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29.91 టిఎంసిలు ఉండగా నీటి సామర్థ్యం 14.06 టిఎంసిలుగా ఉంది. సింగూరు ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1595, ఔట్‌ఫ్లో 391 క్యూసెక్కులుగా ఉంది.

## రాష్ట్రాన్ని బిఆర్ఎస్ దివాలా

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువగా ఇక్కడ చూపిస్తామన్నారు. రాహుల్ గాంధీ బాటలోనే తాము నడుస్తామన్నారు. ప్రతిపక్ష నాయకులను టీవీలో చూపిస్తున్నామని చెప్పారు. సభలో తానను మాట్లాడనివ్వడం లేదని హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇస్తూ తాము ఎవరికీ భయపడమన్నారు. ఇప్పటికే హరీష్ రావు గంట మాట్లాడారరని, ఆయన సమయం మాట్లాడే సమయం అయిపోయిందని, సభా సమయాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని సూచించారు.

## ఒలింపిక్స్‌లో దేశం గర్వించేలా మెడల్స్ తీసుకురండి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జులై27:** పారిస్‌లో జరుగుతున్న 2024 ఒలింపిక్స్‌లో దేశం గర్వించేలా పథకాలు తీసుకురావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. 2024 ఒలింపిక్స్‌లో పాల్గొంటున్న భారత క్రీడాకారుల బృందానికి శనివారం ఒక ప్రకటనలో ఆయన శుభాకాంక్షలు చెప్పారు.'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' నినాదంతో పారిస్ వేదికగా ఒలింపిక్స్ క్రీడల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు.. తమ స్వప్నాన్ని సాకారం చేసుకునే తుది అంకానికి చేరుకున్నారని పేర్కొన్నారు. 2023లో జరిగిన ఆసియా క్రీడల్లో భారత్ 107 మెడల్స్ సాధించిందని ఆయన గుర్తుచేశారు.ఒలింపిక్ పథకాన్ని సాధించాలన్న లక్ష్యమే ఊపిరిగా పెట్టుకున్న క్రీడాకారుల స్వప్నానికి రూపమిచ్చేలా టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్(టీఓపీఎస్) పథకానికి కేంద్ర ప్రభుత్వం రూపకల్పన చేపట్టినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. అలాగే భారతదేశ మిషన్ ఒలింపిక్స్ సెల్(ఎంఓసీ) అనే ఓ కమిటీని ఏర్పాటుచేశామన్నారు. ఇందులో మాజీ అథ్లెట్లు, కోచ్‌లు, పలు క్రీడా సంఘాలకు సంబంధించిన సమర్థులైన అధికారులను కేంద్రం నియమించిందని వివరించారు. వీటి ద్వారా క్రీడాకారులు పథకాలు సాధించేందుకు ఏమేం కావాలి, వాటిని ఎలా సమకూర్చాలనే దానిపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు.బ్యాడ్మింటన్ స్టార్, రెండుసార్లు ఒలింపిక్స్ మెడల్ సాధించిన పీవీ సింధు.. మూడోసారి ఒలింపిక్స్ పథకాన్ని సాధించేలా 12 మంది ప్రత్యేక నిపుణుల బృందం ఆమెకు సహకరిస్తోందన్నారు. ఇందులో భాగంగా.. జర్మనీ–ఫ్రెంచ్ సరిహద్దుల్లోని 'సార్ బ్రూకెన్' అనే చోట సింధుకు బూట్ క్యాంప్ ఏర్పాటుచేసి శిక్షణనిస్తున్నారని కిషన్ రెడ్డి వివరించారు. టేబుల్ టెన్నిస్ చాంపియన్ మానికా బాత్రా కోసం.. బాల్ బౌన్సింగ్, పేస్, స్పిన్ బాగా ఉండే చైనా నుంచి ఇంపోర్ట్ చేసుకున్న టేబుల్ టెన్నిస్ బల్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. హార్స్ రైడింగ్‌లో భాగమైన.. ఈక్వెస్ట్రేన్ పోటీలో పాల్గొనే అనుష్ అగర్వాల్ కోసం.. ఆయన గుర్రానికి అవసరమయ్యే ప్రత్యేక ఫీడ్ ను, బ్లాంకెట్లు, బూట్స్, సాడిల్స్ వంటివి సమకూర్చినట్లు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం భారతదేశపు తొలి నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని రూ.634.34 కోట్లతో మణిపూర్‌లో ఏర్పాటు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ సైన్స్, స్పోర్ట్స్ మ్యానుఫ్యాక్చరింగ్, కోచింగ్, స్పోర్ట్స్ సైకాలజీ వంటి కీలకమైన అంశాలపై ఈ యూనివర్సిటీ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా ఖేలో ఇండియా కేంద్రాలు, 30కి పైగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లు క్రీడాకారుల కోసం పనిచేస్తున్నాయన్నారు. దీంతోపాటుగా మనదేశపు ప్రాచీన క్రీడలైన మల్లకుంభ్, థాంగ్ టా, గట్కా, కల్పెట్ట వంటి క్రీడలను ప్రమోట్ చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. 'ఖేల్ మహాకుంబ్' వంటి వేదికల ద్వారా.. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో నిక్షిప్తంగా ఉన్న క్రీడాసామర్థ్యాన్ని వెలికితీసి వారిని మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఒలింపిక్స్ కు వెళ్లిన క్రీడాకారులు విజయంతో తిరిగిరావాలని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు.



# హైదరాబాద్‌కు నిధులు తీసుకరావడంలో కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు విఫలం: పొన్నం

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జులై27:** భాగ్యనగరం అభివృద్ధికి ఇబ్బందులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంసించారు. హైదరాబాద్‌కు రూ.10 వేల కోట్లు ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు పొన్నం ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గతంలో టూరిజం మంత్రిగా పని చేసిన కిషన్ రెడ్డి హైదరాబాద్‌కు ఒక్క రూపాయి తీసుకురాలేదని, గతంలో స్మార్ట్ సిటీ వస్తే కరీంనగర్‌కు ఇచ్చారని, హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎన్ని నిధులు తీసుకవచ్చారో చెప్పాలని నిలదీశారు. హైదరాబాద్‌కు రూపాయి తీసుకురాలేని వాళ్లు కేంద్రమంత్రులుగా ఉండే అర్హత లేదని చురకలంటించారు. హైదరాబాద్‌కు నిధులు తీసుకరా వడంలో కేంద్రమంత్రులు కిషన్



రెడ్డి, బండి సంజయ్‌లు విఫలమ య్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు హైదరాబాద్ నగరాని కి స్మార్ట్ సిటీ నిధులు తీసుకరావాలని పొన్నం డిమాండ్ చేశారు. విభజన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని స్పష్టం చేశారు. బలహీన వర్గాల రిజర్వేషన్లకు ఇబ్బందులు లేకుండానే పంచాయతీ ఎన్నికలకు వెళ్తామని వివరించారు. విహారయాత్రలకు వెళ్లినట్లు కాళేశ్వరం ప్రాజెక్టుకు బిఆర్ఎస్ నేతలు వెళ్లారని, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చి అల్టిమేటంకు ఎవరూ భయపడే ప్రసక్తే లేదన్నారు.రైతులను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని పొన్నం హామీ ఇచ్చారు. గంగా ప్రక్షాళనకు మోడీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేసిందని, కానీ మూసీ అభివృద్ధికి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, అందుకే నిరసన తెలియజేయడం కోసమే నీతిఅయోగ్ సమావేశాన్ని బైకాట్ చేస్తున్నామని చెప్పారు. తమ్మిడిహట్టి దగ్గర బ్యారేజ్ కట్టకపోవడం వల్ల భారీ నష్టం జరిగిందని పొన్నం వివరించారు.

# కరెంట్ కోతలపై శాసనసభలో భట్టికి హరీశ్‌రావు సవాల్..

(మొదటి పేజీ తరువాయి)

పలు అంశాల పట్ల నిలదీశారు.ఏ ప్రభుత్వమైతే ఇతరులను ఎక్కువగా నిందిస్తుందో, ఆ ప్రభుత్వం తన అసమర్థతను, వైఫల్యాలను బయటపెట్టుకుంటుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి వ్యాఖ్యానించడానికి ఈ మాటలు సరిగ్గా సరిపోతాయి. బడ్జెట్ ప్రసంగమంతా బీఆర్ఎస్‌ను తిట్టిపోయడం కోసమే తయారు చేసినట్లుంది. రాజకీయ కరపత్రం లాగా ఉంది. బడ్జెట్ ప్రసంగానికి ఉండాల్సిన గంభీరత గానీ, దార్శనికత గానీ ఏమాత్రం లేదు. ఫార్ములేషన్ ఆఫ్ పాలసీ కన్నా, హ్యూమిలియేషన్ ఆఫ్ అపోజిషన్మీదనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించారు. నేను సూటిగా ఒక మాట అడుగుతున్నా. ఎన్ని రోజులు మా పేరు చెప్పి బతుకుతరు. మీరు చేసింది ఏందో, చెయ్యబోయేదిఏందో గది చెప్పరాదు. 8 నెలలు గడుస్తున్నయి అధ్యక్షా. మన రాష్ట్రంలో దశ, దిశ లేని పాలన నడుస్తున్నది. ఈ రోజు వరకు ఒక్క పాలసీని సమగ్రంగా రూపొందించలేదు, ప్రజలకు వెల్లడించలేదు. ఎంతసేపు ఉత్త రాజకీయ రొద, కాయగొరుకుడు మాటలు. ఏమి లేని విస్తరాకుకుఎగురుడు ఎక్కువ అనే సామెత గుర్తుకువస్తుంది. విజన్లేదు, విషయం లేదు, ఇప్పటివరకు సాధించిన ఒక విజయం లేదు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

### ఇంత కన్ఫ్యూజనా? ఇంత కుట్రనా?

ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క స్వీపింగ్ కామెంట్స్ చేయడంలో సిద్ధ హస్తులని ఈ బడ్జెట్ నిరూపిస్తుంది. ఒకవైపు బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్ళలో అన్ని రంగాలలో పూర్తిగా వైఫల్యం చెందింది అని రాశారు. మరోవైపు ఇదే బడ్జెట్‌లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 3,47,229 అని పేర్కొన్నారు. ఇంత సెల్ఫ్ కాంట్రడిక్షనా? ఇంత కన్ఫ్యూజనా? ఇంత కుట్రనా? 2014 లో తలసరి ఆదాయంలో తెలంగాణ 11వ స్థానంలో ఉండేది. గోవా, సిక్కిం మినహా దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపాం. తలసరి ఆదాయం ఇంత గొప్పగా మా పాలనలో పెరిగిందా? ఎనిమిది నెలల మీ పాలనలో పెరిగిందా? గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్తరా భట్టి గారూ? అని హరీశ్‌రావు నిలదీశారు.

### చెయ్యి పార్టీ వాళ్లు చెవిలో పుష్పగుచ్ఛాలు పెడుతరని భట్టి ప్రసంగం విన్నంక అర్థమైంది

నాలుగున్నర లక్షలు లేని జీఎస్డీపీని పద్నాలుగున్నర లక్షల పైకి తీసకపోయింది బీఆర్ఎస్ పాలనా? మీ కాంగ్రెస్ పాలనా? 2014 లో దేశ జీడీపిలో తెలంగాణ కాంట్రిబ్యూషన్ 4.1 శాతం. పదేళ్లలో 5 శాతానికి పోయింది. ఇది పదేండ్ల మా శ్రమ ఫలితమా? ఎనిమిది నెలల మీ డ్రామా ఫలితమా? 2013–14లో కోటి 7లక్షలున్న పంటల ఉత్పత్తిని, 4కోట్ల టన్నులకు తీసుకుపోయింది మా పరిపాలనా? మీ పరిపాలనా? మేము వ్యవసాయానికి ఏం చెయ్యకుండనే నాలుగు రెట్లు ఎక్కువ పంట పండిందా? చెయ్యి పార్టీ వాళ్లు చెవిలో పుష్పగుచ్ఛాలు పెడుతరని భట్టి ప్రసంగం విన్నంక అర్థమైంది. రెండేండ్ల వ్యవధిలో అన్ని రంగాలకు 24 గంటల కరెంట్ ఇచ్చే స్థాయికి తీసుకుపోయామని హరీశ్‌రావు తెలిపారు.

### పది నిమిషాలల్ల మొత్తం ఖుల్లంఖుల్ల అయితది

ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం తిప్పితిప్పికొడితే 7778 మెగావాట్లు. పురోభివృద్ధి లేదని మీరు చెప్పిన ఒకే ఒక్క దశాబ్దంలో తెలంగాణ స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 19,483 మెగవాట్లకు పెరిగింది. మీరు చేసినదానికి మూడింతలు చేసినం. ఈ మధ్య అదనంగా 1400 మెగావాట్లు ఎన్టీపీసీ నుంచి వచ్చింది. మీ ఇందిరమ్మ రాజ్యంలో తలసరి విద్యుత్ వినియోగం ఎంతుండేదో తెలుసా కేవలం 1196 యూనిట్లు. అనుకున్నంత పురోభివృద్ధి సాధించలేదని గౌరవ ఆర్థిక మంత్రి పేర్కొన్న బీఆర్ఎస్ పరిపాలనలో తలసరి విద్యుత్ వినియోగం 2349 యూనిట్లకు పెరిగింది. గిదంత కాదు భట్టి గారు. గింత చర్చ, ఇన్ని సాక్ష్యాలు కూడా అవసరం లేదు. ఈరోజు పరిస్థితి గురించే మాట్లాడుకుందాం. స్పీకర్‌ను రిక్వెస్ట్ చేసి టీ బ్రేక్ తీసుకొని మీరు, నేను ఇదే అసెంబ్లీ ముందట ఉన్న గన్ పార్క్ చౌరస్తల ఓ పది నిమిషాలు నిలవడి వచ్చి పోయెటోళ్లను అడుగుదాం. కరెంట్ సరఫరా బీఆర్ఎస్ పరిపాలనల మంచిగున్నదా? కాంగ్రెస్ పరిపాలనల మంచిగున్నదా అని? పది నిమిషాలల్ల మొత్తం ఖుల్లంఖుల్ల అయితది. మాట్లాడితే అర్థం పరమార్థం ఉండాలె కదా అధ్యక్షా. కరెంట్ గురించి రేవంత్ రెడ్డి అప్పుడు టిడిపి ఎమ్మెల్యేగా ఉండి ఏమన్నారు. తన తండ్రి చనిపోతే ఊళ్లో దహన సంస్కారాలు చేసిన తర్వాత కరెంట్ లేక నీళ్లు లేక నెత్తిమీద నీళ్లు చల్లుకున్నా అని నాడు రేవంత్ అన్నరు. అలా ఉంది నాటి కరెంట్ పరిస్థితి. సీఎం, మంత్రుల మీటింగ్ లకు పోలీసులతో పాటు, కరెంటు వాళ్లు జనరేటర్లు పెట్టుకొని రెడీగా ఉంటున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో హైదరాబాద్ మెట్రోకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు:కెటిఆర్

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జులై27:**తెలంగాణపై ప్రధాని మోడీ మొదటి నుంచే మనసులో ద్వేషం నింపుకున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటూనే అందులో తెలంగాణను మాత్రం దూరం పెడుతున్నారన్నారు. ఎన్నిసార్లు తెలంగాణకు నిధులు మంజూరు చేయాలని అడిగినప్పటికీ ఆయన పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలపై మాత్రం ఎనలేని ప్రేమ చూపుతున్నారని దుయ్యబట్టారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు చేసిన అన్యాయం అంత ఇంత కాదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ మెట్రో కోసం నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ పెడచెవిన పెట్టారని మండిపడ్డారు. తాజాగా ప్రకటించిన బడ్జెట్‌లోనూ మళ్లీ హైదరాబాద్ మెట్రోకు మొండి చెయ్యే చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచే తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ మోడీ తన తెలంగాణ వ్యతిరేకత ఎన్నోసార్లు బయటపెట్టుకున్నారని చెప్పారు. అదే ద్వేషాన్ని మన రాష్ట్ర అభివృద్ధిని నిధులు ఇచ్చే విషయంలోనూ చూపిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

### బిజెపికి తెలంగాణ ప్రజలు 8 ఎంపీ సీట్లు ఇచ్చినా అదే వివక్షా..?

కేంద్రంలో ఎన్‌డిఎ అధికారంలోకి వస్తుందన్న ఉద్దేశంతో గెలిచే పార్టీ ఎంపీలు ఉంటే మన రాష్ట్రం అభివృద్ధి అవుతుందని భావించిన తెలంగాణ ప్రజలు ఈ సారి బిజెపికి 8 ఎంపీ సీట్లు ఇచ్చారని, కానీ ఏం ప్రయోజనం అని కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కన్నా కూడా మనకు నిధుల్లో కోతలు పెట్టారన్నారు. మరి మన రాష్ట్రం నుంచి గెలిచిన బిజెపి ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బిజెపికి 8 సీట్లు ఇచ్చింది.. రాష్ట్రంపై ఇలా వివక్షను మరింత చూపేందుకేనా అని అడిగారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు కూడా హైదరాబాద్ మెట్రోకు ఎన్నోసార్లు నిధులు కావాలని అడిగితే పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఇదే కేంద్రం హైదరాబాద్ మెట్రోను విస్మరిస్తూ మిగతా రాష్ట్రాల్లో మెట్రో ప్రాజెక్ట్‌లకు మాత్రం భారీగా నిధులు కేటాయిస్తుందని లెక్కలతో సహా కెటిఆర్ వివరించారు. ఉత్తరప్రదేశ్ (4 ప్రాజెక్టులు)–రూ. 5,134.99 కోట్లు,మహారాష్ట్ర (3 ప్రాజెక్టులు) – రూ. 4,109 కో ట్లు, గుజరాత్ (3 ప్రాజెక్టులు)– రూ. 3,777.85 కోట్లు, ఢిల్లీ (2 ప్రాజెక్టులు) – రూ. 3,520.52 కోట్లు, కర్ణాటక–రూ. 1880.14 కోట్లు, మధ్యప్రదేశ్ (2 ప్రాజెక్టులు) – రూ. 1,638.02 కోట్లు, బీహార్ – రూ. 1,400.75 కోట్లు, తమిళనాడు–రూ. 713 కోట్లు, కేరళ (2 ప్రాజెక్టులు) – రూ. 146.74 కోట్లు, రాపిడ్ రైల్ ప్రాజెక్ట్ (ఢిల్లీ –ఘజియాబాద్)–రూ. 1,106.65 కోట్లు అని తెలిపా రు. గత పదేళ్లలో దేశంలోని 20 మెట్రో ప్రాజెక్ట్‌ల కోసం మోడీ ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు భారీగానే నిధులు కేటాయించిందని, కానీ తెలంగాణకు మాత్రం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదన్నారు. హైదరాబాద్ మెట్రో విషయంలోఅన్యాయాన్ని మోడీకి వివరించి రాష్ట్ర బిజెపి ఎంపీలు నిధులు తేవాలని డిమాండ్ చేశారు.




## తెలంగాణలోని 13 మంది డీఎస్పీలకు పదోన్నతులు



**తెలంగాణ వీణ/ హైదరాబాద్, జులై27:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పనిచేస్తున్న డీఎస్పీలకు అడిషనల్ ఎస్పీలుగా పదోన్నతులు కల్పించా రు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. సీఐడీ విభాగంలో డీఎస్పీలుగా పనిచేస్తున్న కె శంకర్, డి. ఉపేంద్రా రెడ్డి, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో పనిచేస్తున్న బి. ప్రతాప్‌కుమార్, ఎ.విశ్వప్రసాద్, ఏసీబీలో డీఎస్పీలుగా పనిచేస్తున్న బి. శ్రీకృష్ణాగౌడ్, డి.కమలాకర్‌రెడ్డికి అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు కల్పిస్తూ డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అంబర్‌పేటలోని పీటీసీలో డీఎస్పీలుగా పనిచేస్తున్న జి.వెంకటేశ్వర బాబు,పిచ్చయ్య, ఇంటెలిజెన్స్‌లో పనిచేస్తున్న జె. నర్సయ్య, నిజామాబాద్‌లోని సీసీఎస్‌లో ఏసీపీగా పనిచేస్తున్న బి. కిషన్‌కు అడిషనల్ ఎస్పీలుగా ప్రమోషన్ కల్పించారు.హైదరాబాద్‌లోని టీజీపీఏలో ఉన్న ఎండీ. మాజిద్, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డీఎస్పీగా పనిచేస్తున్న జి. బస్వారెడ్డి, సైబరాబాద్ సీఐ సెల్‌లో ఏసీపీ ఉన్న కె.పుల్లయ్యకు అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు కల్పిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతులు పొందిన అధికారులంతా 15 రోజుల్లో డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని రవిగుప్తా ఆదేశించారు.

## శ్రీశైలం జలాశయానికి పోటెత్తిన వరద..

**తెలంగాణ వీణ/శ్రీశైలం,జులై27:** శ్రీశైలం జలాశయానికి ఎగువ పరివాహక ప్రాంతాల నుండి భారీగా వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. శనివారం సాయంత్రం నాటికి శ్రీశైలం ప్రాజెక్టుకు 2,97,886 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. జూరాల ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి ద్వారా 19,683 క్యూసెక్కులు, క్రస్ట్ గేట్ల ద్వారా 2,92,861క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 99,736 క్యూసెక్కుల నీరు శ్రీశైలంకు చేరుకుంది.శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా, ప్రస్తుతం 866.40 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 127.5950 టీఎంసీలు ఉన్నాయి. 53,795 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

## మొక్కలు నాటుదాం

**-పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం**

**-లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు**



**తెలంగాణ వీణ/తిరుమలాయపాలెం,జూలై27:**విరివిగా మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు అన్నారు.వన మహోత్సవంలో భాగంగా శనివారం తిరుమలాయపాలెంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.కొబ్బరి,పనస,కోరండ,బాదం తదితర మొక్కలను ఆసుపత్రి ఆవరణలోని ఖాళీ ప్రదేశాలలో నాటారు.పులిగుట్ట ప్రాంతంలోని ఖాళీగా ఉన్న ప్రదేశంలో విత్తన బంతులను విసిరారు. డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలన్నారు. మొక్కలు నాటి అవి వృక్షాలుగా ఎదిగే వరకు కాపాడుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్పిపి రావు,దుర్గా మల్లేశ్వరరావు, విశ్వేశ్వరరావు, సోమేశ్వరరావు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీయుడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ



**తెలంగాణ వీణ/గూడూరు,జూలై27:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజెయు) మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గా గూడూరు మండల సినియార్ జర్నలిస్ట్ ప్రముఖ పత్రిక వార్త సత్యనారాయణ ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు చిత్తనురి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి లు ప్రకటించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ....గూడూరు మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టుగా ఐజెయు సీనియర్ సభ్యులుగా నన్ను గుర్తించి జిల్లా కార్యవర్గ లో అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు నాకు సహకరించిన మండలంలోని జర్నలిస్టు మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని అన్నారు.సంఘంలో చిత్తశుద్ధితో ఉంటూ జర్నలిస్టుల సమస్యలపై స్పందిస్తూ అనునిత్యం సంఘం అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు.

## పేద వయోవృద్ధులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

**తెలంగాణవీణ/గుంటూరు, జూలై27:**గుంటూరు కొత్తపే టలోని శ్రీ హనుమాన్ ఆదర్శ సేవా సమితి కార్యాలయంలో పేద వయోవృద్ధులకు బియ్యము, నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం జరిగింది.విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి,సంఘ సేవకులు, సాహిత్యాభిమాని పలకలూరి శివరావు ముఖ్య అతిథిగా పాల్గొని నిత్యావసర వస్తువులు,బియ్యము పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దాతలు,స్వచ్ఛంద సంస్థలు వయోవృద్ధులకు, అనాథలకు తమ వంతు సహాయ సహకారాలు అందించి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి.రమణ,ఎం.మురళీకృష్ణ, ఎం.లీలాకర్, పీవీ సుబ్రహ్మణ్యం,మాదాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలనకు వస్తున్న ఆదరణ చూడలేక హరీష్ రావు మాటలు

**- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**ఈరోజు అసెంబ్లీ లో హరిష్ రావు బడ్జెట్ పై ప్రజలను తప్పుద్రోవ పట్టించే సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆ మాటలను తిప్పికొట్టారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య అసెంబ్లీ లో మాట్లాడుతూ పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉండి చేసిన వాగ్దానాలు మరిచిపోయి పరిపాలన చేసిన మీరు ప్రజాపాలన పై,మంత్రుల పై హరీష్ రావు మాట్లాడటం సిగ్గు చేటుగా ఉందన్నారు.హరీష్ రావు మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవలన్నారు.మీరు దళితుడిని సీఎం ని చేస్తా అని చెప్పి చేయలేదన్నారు,డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తాఅనిచెప్పి ఇవ్వలేదన్నారు.రుణమాఫీ చేస్తామని చేయలేదన్నారు,మూడు ఎకరాల భూమి అని చెప్పి ఇవ్వలేదన్నారు.కానీ ఈ ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీ ల అమలు చేయడం చూసి జీర్ణించుకోలేక తెలంగాణ రాష్ట్ర మహిళల,ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి హరీష్ రావు మండుతున్నారని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కళ్ళల్లో కళ్ళు పెట్టి చూడలేని ప్రతిపక్ష నాయకుడు ఎక్కడ పడుకున్నాడని ప్రశ్నించారు.గ్రామంలో రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం ఆగం చేశారన్నారు.విఆర్ ఓ,విఆర్ ఏ వ్యవస్థను పూర్తిగా ఆగం చేసారని మండిపడ్డారు,ధరణి పేరుతో అనేక సమస్యలు తీసుకొనివచ్చారని తెలిపారు.చీల్చి చెండాడుతా అన్న మాజీ సీఎం ప్రతిపక్ష నాయకుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. 100సమస్యలతో ప్రజలు మా వద్దకు వస్తే అందులో సుమారు 90 సమస్యలు ధరణితో వచ్చిన సమస్యలెన్నారు.ప్రజాపాలన వచ్చిన తర్వాత రెవిన్యూ పరంగా ఉన్న సమస్యలను పరిష్కారం కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రెవెన్యూ వ్యవస్థను ఆగం చేసిన మీరు ఈరోజు బడ్జెట్ గురించి మాట్లాడం ఏంటి అని ప్రశ్నించారు.

# అఖిల భారత యాదవ మహాసభకు సంబంధంలేని వ్యక్తి గడ్డం శ్రీనివాస్ యాదవ్: మహాసభ ప్రతినిధులు

**తెలంగాణ వీణ/తార్నాక:** అఖిల భారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న వేల అఖిల భారత యాదవ మహాసభకు సంబంధం లేని వ్యక్తి గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఒక నకిలీ బోగస్ సంస్థ నుండి అధ్యక్షుడు అయినట్లు పత్రిక ప్రకటనలో రావదాన్ని అఖిల భారత యాదవ మహాసభ జాతీయ మరియు రాష్ట్ర నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నామని కాచిగూడ రాష్ట్ర సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ గత వంద సంవత్సరాలుగా నిర్విరామంగా పనిచేస్తూ 1924 సంవత్సరం నుండి ఎందరో మహానుభావులు లోక్‌సభ స్పీకర్లుగా, రాజ్యసభ వైస్ చైర్మన్లుగా, కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా, పలు రాష్ట్ర ముఖ్యమంత్రులుగా, ఉప ముఖ్యమంత్రులుగా, పార్లమెంట్ సభ్యులుగా, ఎమ్మెల్యేలుగా అఖిల భారత యాదవ మహాసభ జాతీయ అధ్యక్షులుగా మరియు కార్యవర్గ సభ్యులుగా సేవలందించారు అని తెలుపుటకు గర్వంగా ఉంది. మాజీ కలకత్తా షరీఫ్ డాక్టర్ స్వాపన్‌కుమార్ ఘోష్ యాదవ్ ప్రస్తుత జాతీయ అధ్యక్షులు, ప్రస్తుత శతాబ్ది ఉత్సవ సమితి చైర్మన్ మరియు జాతీయ ఉపాధ్యక్షులు సత్య ప్రకాష్ సింగ్ యాదవ్ గారు, అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బద్దుల బాబు రావు యాదవ్ గారు పనిచేస్తున్నారు అటువంటి చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ మహాసభ తమిళనాడుకు చెందిన కొంత మంది నకిలీ బోగస్ సంస్థను సృష్టించి, తమిళనాడుకే పరిమితమైన సంఘాన్ని అఖిల భారత




యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను నియమించటం ముమ్మాటికీ చట్ట విరుద్ధం, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యాదవులను తప్పుదోవ పట్టిస్తూ ఎటువంటి అజెండా లేకుండా కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు అని తెలిపారు. అఖిలేష్ యాదవ్ గారు మాజీ ముఖ్యమంత్రి మరియు ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు అతని సూచన మేరకు నియమితుల్కెనారు అని పత్రికలో తెలపడం చాలా దారుణం అని...యాదవ సంఘ నియామకాల్లో అఖిలేష్ యాదవ్ గారి జోక్యం ఉండదు అని తెలిపారు ...కనీసం యాదవ మహాసభ కార్యవర్గ సభ్యునిగా కూడా పనిచేయని గడ్డం శ్రీనివాస్ యాదవ్ నకిలీ బోగస్ సంస్థతో చేతులు కలిపి యాదవులను తప్పు దోవ పట్టిస్తున్నారని తెలిపారు. ఇకపై రాబోవు కాలంలో అఖిల భారత యాదవ మహాసభ సంస్థ పేరును వాడుకున్నట్లైతే ఖచ్చితంగా చట్టపరంగా చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీంద్రనాథ్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, జాతీయ కార్యదర్శి ఏ రమేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు బ్కెకన్ శ్రీనివాస్ యాదవ్, పోచబోయిన శ్రీహరి యాదవ్, రాష్ట్ర కోశాధికారి దారబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి దొంతిబొయిన శ్రీనివాస్ యాదవ్, గ్రేటర్ హైదరబాద్ అధ్యక్షులు మేల్కొల్ మహేందర్ యాదవ్, జాతీయ యువజన కార్డినెటర్ గొర్ల యశ్వంత్ యాదవ్, గ్రేటర్ హైదరబాద్ యువత అధ్యక్షులు యం. విజయ్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# గాయత్రి పంప్ హౌస్ వద్ద విడుదలైన కాళేశ్వరం జలాలు

**- ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యేసుంకె రవి శంకర్**

**తెలంగాణ వీణ/రామడుగు, జులై 27:** రామడుగు మండలం లక్ష్మీపూర్ లోని గాయత్రి పంపు హౌస్ వద్ద విడుదలైన కాళేశ్వరం జలాలు ప్రత్యేక పూజలు నిర్వహించిన బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలం చేయక వర్షాలు రాక రైతులు నార్లు ముదిరిపోయినటువంటి సందర్భంలో రైతులు హరిగోశపడుతున్నటువంటి రోజుల్లో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయంతో కేటీఆర్ ఆధ్వర్యంలో ఎల్ఎండి అదేవిధంగా మేడిగడ్డ కన్నెపల్లి పంపు హౌస్ రిజర్వాయర్లు సందర్శించి రోజు 11 లక్షల క్యూసెక్కులు మేడిగడ్డ ద్వారా వృధాగా సముద్రంలో కలుస్తున్న కూడా కనికరం లేని కాంగ్రెస్ ప్రభుత్వం మరి ఇవాళ నీళ్లు ఇవ్వాలనేటువంటి సోయి లేనటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టి రైతులకు నీళ్లు అందించకపోగా బ్యారేజీలలో రిజర్వాయర్లు గోదావరి నిండుగా ఉన్నా కూడా ఇవాళ నీళ్లు ఇవ్వకుండా కేసీఆర్ మీద కక్ష రైతుల మీద పగతో ఉన్నటువంటి సందర్భంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నిన్న అందరితో సుమారుగా రెండు రోజుల పర్యటన ఎల్ఎండి నుంచి ప్రారంభమై మేడిగడ్డ ప్రాజెక్టులు సందర్శించి ఆగస్టు రెండో తారీకు వరకు నీళ్లు విడుదల చేయకపోతే 50 వేల మందితో కేసీఆర్ కేటీఆర్ నేతృత్వంలోటిఆర్ఎస్ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ నాయకులు అందరితో కలిసి మరి ఆ పంపులను మేమే ఆన్ చేస్తామని ప్రెస్ మీట్ పెట్టి చెప్పినటువంటి సందర్భంలో వెంటనే మరి నీళ్లను గాయత్రి పంప్ ద్వారా రంగనాయక సాగర్ కొండపోచమ్మ మల్లన్న సాగర్ కు తరలించడానికి వాళ్ళ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని విడుదల చేసింది ఇది పూర్తిగా బీఆర్ఎస్ విజయంగా రైతుల విజయం గా భావిస్తఉన్నాం ఇప్పటికైనా చెప్పినటువంటి హామీలను రైతు భరోసా గాని రైతు భీమా గాని రైతు సంబంధించినటువంటి రుణమాఫీ గాని చేస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను రైతుల పట్ల వాళ్ల కొంత భావించే అవకాశం ఉంటది కనుక ఈనీళు విడుదలకావడంయావత తేలంగాణలోఉన్నటువంటి రైతాంగం అంతా కూడా మరి ఇవాళ ఇది పూర్తిగా బీఆర్ఎస్ పార్టీ రైతుల విజయంగా భావిస్తావనం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఇప్పటికైనా నిజాన్ని గ్రహించి మీరు చేసినటువంటి సుదీర్ఘమైనటువంటి రెండు రోజుల పోరాట ఫలితంగా నీళ్లు విడుదల కావడం చాలా




కూడా కట్టకపోవడం ఒక ఎస్సారెస్పీ తప్ప ఒక్క ప్రాజెక్టు కూడా తెలంగాణ లేకపోవడం ఇకనుంచి వలసలు ఆత్మహత్యలు ఆకలి చావులు తాగడానికి నీళ్లు లేక సాగు చేసుకుందామంటే చుక్క నీరు లేక ఆనాడు ఉన్నటువంటి పరిస్థితులు తెలంగాణ ఉద్యమమే నీళ్ల కోసం నిధుల కోసం నిరుద్యోగాలను వాళ్లకు అవకాశాలు కల్పించడం కోసమే మరి ఉద్యోగం సాగింది ఇవాళ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా గాయత్రి ద్వారా మరి బహుళార్థక సాధక ప్రాజెక్టు మేడిగడ్డ సుందిళ్ల అన్నారం నుంచి 600 పైచిలుకు మీటర్ల ఎత్తుకు మరిఈనీళ్లనుతీసుకొచ్చినటువంటి అపర భగీరథుడు కేసీఆర్ అలాంటి ఒకఅద్భుతమైనటువంటి కాళేశ్వరం ప్రాజెక్టుని గొప్ప ప్రాజెక్టుని అవహేళన సంతోషకరం మరి ఉత్తంకుమార్ రెడ్డి నిన్న మాట్లాడుతూ ఎన్నో మళ్ళీ అబద్ధాలు మాట్లాడే ప్రయత్నం చేశారు ఇవాళ అసెంబ్లీలో కూడా మరి ఈ నీళ్ల విషయంలో ఇంకా మేడిగడ్డ కూలిపోతుంది గోదావరిలో కొట్టుకపోతుందని చెప్పి ఆనాడు మాట్లాడినటువంటి మాటలను ఈరోజు కూడా అసెంబ్లీలో మాట్లాడే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేయడం నిజంగా దురదృష్టకరం మరి 94 వేల కోట్ల రూపాయలతో మొత్తంగా కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం అది అన్నారం సుందిల్లా కావచ్చు అదేవిధంగా మెడిగడ్డ కావచ్చు మీడ్ మానేరు కావచ్చు కొండపోచమ్మ వరకు మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ అన్ని ప్రాజెక్టులు కలిపితేనే మరి అది 94 వేల కోట్ల రూపాయలతో ఇంకా పనులు కూడా పూర్తిగా జరుగుతున్నటువంటి సందర్భం ఉంది దీన్ని లక్ష కోట్ల అవినీతి లక్ష కోట్ల అవినీతి అని అప్పుడు అన్ని కూడా తప్పుడు మాటలు మాట్లాడి అబద్ధపు మాటలు మాట్లాడి ప్రజల్ని మరి మోసం చేసి దగాచేసిమరిఅందలమెక్కినటువంటి కాంగ్రెస్ ఇప్పటికైనా నిజాలను చెప్పాలి మరి అంతేకాకుండా రైతు సంక్షేమ ధ్యేయంగా కేసీఆర్ పనిచేస్తే మరి 65 ఏళ్లు పాలించినటువంటి పాలకులు ఏనాడు కూడా తలాపున గోదారిని పెట్టుకొని ఒక చిన్న ప్రాజెక్టు కట్టక మరి ఎడారి లాంటి తెలంగాణను చేద్దామని ఒక ప్రాజెక్టు చేస్తూ మరి ఆనాడు కేసీఆర్ మూడున్నర సంవత్సరాలలో ఈ కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తే మరి ఈ కాంగ్రెస్ కాళేశ్వరం ప్రాజెక్టును అవహేళన చేసి అది నిర్ధకమైనటువంటి ప్రాజెక్టు మరి దాని ద్వారా ఒక ఎకరానికి కూడా నీళ్లు రావు అని ఇప్పటికీ అనేకమంది మంత్రులు మాట్లాడడం నిజంగా హాస్యాస్పదంగా భావిస్తావున్న మరి నిజంగా ఇది ఈ ప్రాజెక్టు అమెరికా లాంటి దేశాలలో అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడి పెద్ద ఎత్తున దీన్ని మరి అంత పెద్ద ప్రాజెక్టు ఈ ప్రాజెక్టును కట్టినటువంటి మహానుభావుడు కేసీఆర్ అభినందిస్తుంటే కళ్ళు మండినటువంటి కాంగ్రెస్ పార్టీ వాళ్లు కాంగ్రెస్ ను మరి ప్రజలందరూ కూడా గెలిపిస్తే ఒక్కమాట కూడా గొప్ప ప్రాజెక్టు అనకుండా అభినందించకుండా ఇవాళ ఇప్పుడు నీళ్లు బ్రహ్మాండంగా గాయత్రి పంపాల ద్వారా అనేక ప్రాజెక్టులకు నీళ్లు ఈరోజు ప్రారంభమైనవి ఇదే పారదర్శకం కొట్టుకపోతున్న మేడిగడ్డ ఇప్పుడు ఎక్కడ ఉంది అన్న మేడిగడ్డ ఇవాళ దాదాపుగా 11 లక్షల క్యూసెక్కుల నీళ్లతో సముద్రం పాలవుతుంది ఇప్పటికైనామరిస్పందించినందుకు కాంగ్రెస్ వాళ్లకు మరి ప్రత్యేకంగా మా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీసర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు



**తెలంగాణ వీణ/తార్నాక:** బీజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి సి. రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మెట్టుగూడ డివిజన్లో ఘనంగా అమ్మవారి బోనాల ఉత్సవాలు, ఫలహారం బండి వేడుక నిర్వహించారు. బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి , శారదమల్లేష్ , ప్రకాష్ గౌడ్ , హన్మంతు ముధిరాజ్, కన్నాభి రాం,రవి, కృష్ణమూర్తి, బాబు, అనూష, ఎ.ఆర్ విజయ్, సాయి గణేష్, గోపి, శ్రీనాద్, వెంకట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి, బండి సంజయ్ చిత్రపటాలను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు





**తెలంగాణ వీణ/ఓయూ:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం చాలా బాధాకరమని టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ చిత్రపటాలను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. తక్షణమే బండి సంజయ్, కిషన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దయాకర్ మాట్లాడుతూ తెలంగాణపై ప్రధాని నరేంద్ర మోడీ వివక్షతను విడనాడాలని కోరారు. ఏడు లక్షల కోట్ల అప్పుల్లో కొట్టుమిట్టాడుతున్న తెలంగాణను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. తక్షణమే బండి సంజయ్, కిషన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా తెలంగాణ రాష్ట్రానికి నిధులను తీసుకురావడంలో విఫలం చెందారని అన్నారు.

## సోమవారం నుండి వారాంతపు అంగడి సంత ప్రారంభం

### - గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో జవహర్ రెడ్డి

**తెలంగాణ వీణ/ములుగు జిల్లా, జూలై 27:** మండలం చల్వాయి గ్రామంలో ప్రతి సోమవారం నుండి రెవెన్యూ గెస్ట్ హౌజ్ ప్రాంగణంలో అంగడి ప్రారంభించుట కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పంచాయితీ కార్యదర్శి భారతి తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థుల కోరిక మేరకు సామాన్య ప్రజలకు అందు బాటులో వుండే విధంగా తాజా కూరగాయలు పండ్లు వ్యాపారస్తులు సరసమైన ధరలకు అనుగుణంగా ఇక్కడ సంత ఏర్పాటు చేసినట్లు తెలిపారు త్వరలో వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులూ పడకుండా షెడ్లు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ భారతి సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.



# తిరుమలగిరి పల్లవి మోడల్ స్కూల్లో సందడిగా విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవ వేడుక








**తెలంగాణ వీణ/ఉప్పల్:** పల్లవి మోడల్ స్కూల్, తిరుమలగిరి లో 2024 విద్యాసంవత్సరానికి గాను కొత్తగా ఎన్నికైన విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకలో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు ప్రత్యేక అతిథులు హాజరయ్యారు.తిరుమలగిరి బ్రాంచ్ పల్లవి మోడల్ స్కూల్ డైరెక్టర్ డా. ఎస్. కార్తీక్, ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మి సాగర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కల్నల్ షారన్ మార్టిన్ సేన మెడల్ గ్రహీత ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఉత్సాహభరితమైన స్వాగత నృత్యం,సాంస్కృతిక నైపుణ్యాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు అందజేసి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.హెడ్ గర్ల్, హెడ్ బాయ్ స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. తమ తోటి విద్యార్థులు తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేశారు.విచ్చేసినటువంటి అతిథులు కల్నల్ షారన్ మార్టిన్ గారు మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వం అనేది భాధ్యతతో కూడి వస్తుందని, అది విద్యార్థి దశ నుండి అలవర్చుకోవలసిన అవసరం ఉందని, నాయకులు ఎప్పుడూ త్రికరణ శుద్ధితో పని చేస్తుంటారని విద్యార్థులకు తెలియజేశారు. క్రమ శిక్షణను అమలు పర్చడంలో విద్యార్థి నాయకులు ఎంతో అవసరమని విద్యార్థి దశలో శిక్షణ పొందిన ఈ విద్యార్థులంతా మంచి నాయకులుగా ఎదిగి విద్య, క్రీడలు, రాజకీయ, పారిశ్రామిక రంగాల్లో ప్రవే శించి దేశ ప్రగతికి తోడ్పడాలని విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు.తిరుమలగిరిలోని పల్లవి మోడల్ స్కూల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో మరియు విద్యార్థులలో బాధ్యతాయుత స్ఫూర్తిని పెంపొందించడంలో పాఠశాల అంకితభావాన్ని వ్యక్తపరుస్తూ జరిగిన విద్యార్థి నాయకుల ప్రమాణస్వీకారోత్సవ వేడుక కార్యక్రమానికి విచ్చేసినటువంటి అతిథులు ప్రశంసలతో కొనియాడారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు,తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి అందరికీ చిరస్మరణీయమైన అనుభూతిని కలిగించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి సాగర్ విద్యార్థి నాయకులకు తమ అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులు వారి వారి పాత్రలలో నిర్వహించవలసిన కార్యక్రమాలను తమ ప్రసంగం ద్వారా వ్యక్తపరిచారు. చివరగా ఈ కార్యక్రమంలో భాగస్వాములైనటువంటి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి మరియు విచ్చేసినటువంటి గౌరవ అతిథులకు తమ నమస్సుమాంజలి తెలియజేస్తూ హర్షం వ్యక్తపరిచారు.

# అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్ట్

### - 100 గ్రాముల హెరాయిన్,13,000 నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం






**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** రాజస్థాన్ నుండి హెరాయిన్ తీసుకువచ్చి నగరంలో అమ్ముతున్న ఇద్దరు డ్రగ్స్ పెడ్లర్ల నో ఎస్వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్ కు చెందిన హనీషా, సిద్ధిక్ ష, తండ్రి కొడుకులు వృత్తిరీత్యా స్కార్ఫ్ దుకాణం నిర్వహిస్తున్న హనీషా కు 8 మంది సంతానం కుటుంబ పోషణ భారం కావడంతో తన కొడుకు సిద్ధిక్ తో కలిసి కాస్మెటిక్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. వ్యాపారంలో నష్టాలు రావడంతో డ్రగ్ అమ్మితేభారీగా లాభాలు వస్తాయని భావించిన తండ్రి కొడుకులు రాజస్థాన్ కు చెందిన డ్రగ్ సప్లయర్ మౌంట్ నుంచి హెరాయిన్ కొనుగోలు చేసిన తండ్రి కొడుకులు బాలాపూర్ సమీపంలో హెరాయిన్ విక్రయిస్తుండగాపోలీసులు పట్టుకున్నారు. రాజస్థాన్లోని ప్రతాప్ గడ్ జిల్లాకు చెందిన సరఫరా దారు మొంటుతో సంబంధాన్ని ఏర్పరచుకున్నారు.వీరిద్దరూ సప్లయర్ నుండి తక్కువ ధరకు హెరాయిన్ ను కొనుగోలు చేసి హైదరాబాదులో ఎక్కువ దొరకు భావించారు. విమానాశ్రయ రెస్టారెంట్ బాలాపూర్ గ్రామంలో హెరాయిన్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు.వారి వద్ద నుండి నగదు మొబైల్ ఫోన్లు.హనీఫ్ షా, సిద్ధిక్ షా ఇద్దరూ మాదక ద్రవ్యాల అక్రమ వ్యాపారంలో తమ ప్రమేయాన్ని అంగీకరించారు. వినియోగదారులను గుర్తించడానికి పరారీలో ఉన్న మూలాన్ని,ప్రధాన పెడ్లర్ను మోటు ను పట్టుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.కొనుగోళ్లు, విక్రయాలు జరపాలని ప్రజలకు, విద్యార్థులకు విజ్ఞప్తి. ఎన్ డి పి ఎస్ చట్టంలోని సెక్షన్ 31%ూ% ప్రకారం నిషేధించబడిన మాదక ద్రవ్యాలు మాదకద్రవ్యాల రవాణా వినియోగం నేరం 10 సంవత్సరాల పాటు జైలు శిక్ష మరణశిక్ష విధించబడుతుంది. ఈ విపత్తును అరికట్టడంలో పోలీసులకు సహాయం చేయాలని సమాజాన్ని కోరుతున్నాం సి పి సుధీర్ బాబు తెలిపారు.

# డయల్ 100,112 వ్యవస్థ బలోపేతానికి చర్యలు

### - ఫిర్యాదులపై వేగంగా స్పందించి బాధితుల వద్దకు సత్వరమే చేరుకోవాలి: రాచకొండ సిపీ సుధీర్ బాబు

**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా డయల్ 100 , 112 వ్యవస్థను బలోపేతం చేయడానికి బ్లూ కోల్ట్స్ , పెట్రోలింగ్ బృందాల పనితీరును నేరేడ్మెట్ లోని కార్యాలయంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, డయల్ 100 , 112 ద్వారా వచ్చే ఫిర్యాదులపై అధికారులు, సిబ్బంది వేగంగా స్పందించాలని, బాధితుల వద్దకు వీలైనంత తక్కువ సమయంలో త్వరగా చేరుకునేలా పని చేయాలని ఆదేశించారు. తద్వారా నేరాలను అరికట్టవచ్చని, ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరుగుతుందన్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ పోలీస్ సిబ్బంది ప్రస్తుతం నిర్వహిస్తున్న విధుల తీరుతెన్నులను సమీక్షించిన కమిషనర్ ఫిర్యాదుదారులకు మరింత మెరుగైన సేవలందించేందుకుగాను తీసుకోవాల్సిన ముందుస్తు చర్యలపై అధికారులు , సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫిర్యాదులతో పాటు పెట్రోకార్ విధులు నిర్వహించే సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బ్లూకోల్ట్స్ సిబ్బంది సమయపాలన పాటించాలని, ఫిర్యాదులు వచ్చిన వెంటనే నిర్ధేశించిన సమయాల్లో గ్రామీణా, పట్టణ ప్రాంతాల్లో డయల్ 100 ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని ఆదేశించారు. విజిబుల్ పోలిసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది కేవలం పెట్రోలింగ్ విధులే కాకుండా ప్రజల్లో డయల్ 100 , 112 నంబర్ల గురించి మరింతగా అవగాహన కల్పించాలని, సమయస్ఫూర్తితో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజిగిరి పద్మజ , డిసిపి ఎల్ బి నగర్ ప్రవీణ్ కుమార్ ,, డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర, డిసిపి ఎస్బి కరుణాకర్, డిసిపి క్రైం అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, ఏసిపి ఐటీ సెల్ నరేందర్ గౌడ్, ఏసిపి సి.సి.ఆర్.బి రమేష్, ఏసిపి ఎస్బి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అప్పుల బాధ తాళలేక మున్సిపల్ కార్మికుడు ఊరి వేసుకుని ఆత్మహత్య...

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** అప్పుల బాధతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపారు వివరాలు ప్రకారం.. యాదాద్రి మున్సిపల్ కార్మికుడు దూడల నర్సింహ గౌడ్ గత కొంత కాలంగా ఇంటి అవసరాల కోసం అందిన చోట అప్పులు చేశాడు.. అప్పులు తీర్చలేక యాదగిరిగుట్ట గణేష్ నగర్ తన ఇంటి మొదటి అంతస్తులో ఇనుప కడ్డీకి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు..సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలికి చేరుకున్నారు మృతదేహాన్ని పరిశీలించి, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఆసుపత్రికి తరలించారు..కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



# పద్మశాలి సంఘసేవే నా జీవితం

**తెలంగాణా వీణ/హైదరాబాద్:** పద్మశాలి ల కోసం ఏళ్ల తరబడిగా శ్రమించి పని చేసేవారికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్ బోర మల్లేష్ పేర్కొన్నారు.పద్మశాలీలు ఉన్నత పదవులు పొంది అంచెలంచెలుగా ఎదగాలని తమను రాష్ట్ర అధ్యక్షులుగా గెలిపిస్తే ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.శనివారం కూకట్ పల్లి అల్వాల్ బొయిన్ పల్లి సనత్ నగర్ మేడ్చల్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి కులస్తులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పద్మశాలి భవన నిర్మాణానికి భవన నిర్మాణానికి 50 లక్షలు నిధులు మాజీ సి ఎం .కే సి ఆర్ తో మాట్లాడి ఇప్పించమని అతి త్వరలో పూర్తి చేస్తామన్నారు.తమ



గెలుపుకోసం ప్రతి ఒక్కరు సహకరించాలని, ఏది ఏమైనా గెలుపు సాధిస్థామన్నారు.పద్మశాలి సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ పురుషోత్తం మాట్లాడుతూ రాష్ట్రంలో 16 సంఘాలున్నాయి.కానీ హైదారాబాద్ నుండి పద్మశాలి సంఘాల సేవ కే అంకిత మవుతున్న భూర మల్లేష్ కు రాష్ట్ర అధ్యక్షులు గా అధిక మెజారిటీ తో గెలిపించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మ్యారేజ్ బ్యూరో అధ్యక్షులు వనం సుమన్ కూకట్ పెల్లి పద్మశాలి సంఘం అధ్యక్షులు బోగ బాలరాజు ఉపాధ్యక్షులు ఎలిగేటి గోపి.సిద్దుల రాజు లక్మన్ అదేపు శ్రీనివాస్ దేశ్ పెల్లి నర్సింగ్ రావు.రాజేశ్వర్.సనత్ నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి భద్రయ్య సంఘ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## బోనాల పండక్కకు పటిష్టమైన బందోబస్తు: రాచకొండ సిపి సుధీర్ బాబు

**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** బోనాల పండుగకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రజల సహకారంతో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అధికారులను ఆదేశించారు. శనివారం నేరేడుమెట్లోని రాచకొండ కార్యాలయంలో సి పి సుధీర్ బాబు మాట్లాడుతూ సున్నితమైన ప్రాంతాలలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సమర్థవంతమైన సిబ్బందిని బందోబస్తులో ఉంచాలని సూచించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక వేడుకల వంటి కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అన్ని ప్రముఖ దేవాలయ ప్రాంగణాల్లో వాహనాల నంబర్ ప్లేట్ల చెకింగ్, పత్రాల చెకింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రదేశాల్లో బాంబు తనిఖీ బృందాల ద్వారా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని



సూచించారు. కల్లోలాలు రెచ్చగొట్టే పాత నేరస్తుల మీద నిఘా వేసి ఉంచాలని, వారు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# నాగారం సెరినిటి పాఠశాలలో బోనాల ఉత్సవాలు...

**- బోనాలు , పోతరాజుల వేషదారణలో అలరించిన విద్యార్థులు - తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు పండుగ: నోముల జంగిరెడ్డి**

**తెలంగాణవీణ, కీసర :** ఆషాడమాస బోనాల పండుగ సందర్భంగా నాగారం సెరినిటి పాఠశాలలో శనివారం బోనాల ఉత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక నిలిచే పండుగ విశిష్టతను చాటేందుకు పాఠశాల విద్యార్థులు పొతరాజులు, బోనమెత్తిన చిన్నారులు, ఆమ్మవారి ఆలకరణలతో పాఠశాల ప్రాంగణం బోనాల శోభను సంతరించుకుంది. ఈ సందర్బంగా సెరెనిటి





పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు పండగ ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు బొనాల పండుగ విశిష్టతను చాటేలా పోతురాజులు, శివసత్తులుగా, పులి వేష దారులుగా పలు రూపాల్లోని వేషాదారణలతో విశేషంగా అకట్టుకున్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల కార్యదర్శి నోముల వసంత, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనలో చిల్కానగర్ డివిజన్ నెంబర్ వన్: కార్పొరేటర్ బన్నాల



**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏ ఈ రాజ్ కుమార్ డి ఈ అఖిల్ రెడ్డి తో కలిసి చిల్కానగర్ డివిజన్ లోని గుట్టపైన బ్రహ్మంగారి ఆలయం నుంచి మల్లికార్జున్ నగర్ వరకు వేసే సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్ లో మౌలిక సదుపాయాలకు పెద్దపీఠం వేస్తున్నామని,ఒక ప్రణాళిక బద్ధంగా డివిజన్ ని అభివృద్ధి చేస్తున్నామని సీవరేజ్ పైప్ లైన్లు పూర్తిచేసిన వెంటనే నూతన మంచినీళ్ల పైప్ లైన్లు వేయడం అనంతరం సిసి రోడ్లతో అన్ని వీధులను దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, సందేపల్లి శ్రీనివాస్ ,బాలేందర్, ఎండి షఫీ, ఎండి హనీఫ్, కుమార్ నర్సింగ్ నేత,బంటి గౌడ్, పాండు, బస్తీ వాసులు అనంతరెడ్డి, సంధ్య రాణి, విజయలక్ష్మి, రమ ,ఆండాలు, లావణ్య ,మున్ని కుమారి ,పూజ, శ్రీనివాస్, ఐలమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.



# ఆండాళ్ మిక్సర్ షాప్ నిర్లక్ష్యం... వాహనదారులకు ప్రమాదం...

**- డ్రైనేజీలో నూనె పోయడంతో ప్రమాదకరంగా మారిన ఆనంద్ బాగ్ చౌరస్తా.....**

**- డ్రైనేజీ లీకేజీలో నూనె రావడంతో రోడ్డుపై పడిపోతున్న వాహనచోదకులు...**

**- అనుమతులు లేని ఆండాళ్ మిక్సర్ షాప్ పై చర్యలు తీసుకోవాలి...**

**- మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ జిహెచ్ఎంసి కమిషనర్ కు కాలనీ వాసుల వినతి....**




**తెలంగాణవీణ/మల్కాజిగిరి:** మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్ బాగ్ చౌరస్తాలోని ఆండాళ్ మిక్సర్ షాప్ నిర్వాహకుల నిర్లక్ష్యం తో వాహన దారులు ప్రమాదానికి గురవుతున్నామని అనుమతులు లేకుండా అక్రమంగా వ్యాపారం చేస్తున్న ఆండాళ్ మిక్సర్ షాప్ సుచి శుభ్రత లేకుండా డ్రైనేజీ పరిశుభ్రత లేకుండా ఇబ్బందులకు గురి చేయడం వారికి అలవాటే. ఇదే తరహాలో శనివారం ఆండాళ్ మిక్సర్ షాప్ వారి డ్రైనేజీ లీక్ అయి మురుగునీరు ఏరులై పారింది. కానీ ఆండాళ్ మిక్సర్ షాప్ యాజమాన్యం వాడిన నూనెను డ్రైనేజీలో పోయడంతో మురుగునీరు తో పాటు నూనె కూడా రోడ్డుపై పారడంతో వాహన చోదకులకు ప్రమాదాలు తప్పలేదు. కనీస జాగ్రత్తలు లేకుండా తమ ఇష్టానుసారంగా వివరించడంతో సుమారుగా ఈ ప్రధాన రహదారిపై వెళ్లే వాహనదారులు కింద పడిపోవడంతో పలు గాయాలు కూడా జరిగిన సంఘటనలు ప్రత్యక్షంగా అందరిని కోపోద్రికానికి గురిచేసాయి. ఆండాళ్ మిక్సర్ షాప్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఇలాంటి నిర్లక్ష్య వైఖరి వివరిస్తున్న ఆండాళ్ మిక్సర్ షాపు పై మల్కాజ్గిరి సర్కిల్ అధికారులు సంబంధిత పోలీసు వారు తక్షణమే చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కాలనీవాసులు కోరుతున్నారు.

## ఎస్ఆర్డిజి స్కూల్లో విద్యార్థులు విన్యాసాలు





**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు పండుగ ప్రత్యేకంగా నిలుస్తుందని ఎస్ ఆర్ డి జి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల తెలిపారు. శనివారం ఓల్డ్ నేరేడ్మెట్లోని ఎస్ఆర్డిజి పాఠశాల విద్యార్థులతో శివాసత్తులు పూనకాలు, పోతారాజులు విన్యాసాలు భాజ భజంత్రీలు మధ్య బోనమెత్తింది ఆషాడ మాసం బోనాలు ఆవరణంలో విద్యార్థినీ విద్యార్థులతో బోనాలు ఉత్సవాలు విద్యార్థినీ విద్యార్థులతో సాంప్రదాయ దుస్తులతో బోనాన్ని అమ్మవారికి దేవాలయానికి తీసుకెళ్ళ నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలు పోతరాజులు విన్యాసాలతో నృత్యాలు చేశారు. ఎస్ ఆర్ డీ జి పాఠశాల ఆవరణం పండుగ వాతావరణం సంతరించుకుంది ఈ సందర్భంగా ఎస్ ఆర్ డి జి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు పండగ ప్రత్యేకంగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదారాబాద్‌లో పెరిగిన ట్రాఫిక్



**తెలంగాణ వీణ/హైదారాబాద్:** హైదారాబాద్ లో ట్రాఫిక్ పూర్తిగా పెరిగింది.దీంతో ప్రయాణీకులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.గంటల తరబడి గా ట్రాఫిక్ రోడ్ల పై నిల్చి పోవడం తో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బంజారాహిల్స్,జూబ్లి హిల్స్ చిక్కడ పెల్లి, అమీర్ పేట్.ఏరియాల్లో శనివారం ట్రాఫిక్ స్తంభించింది.

## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుక

**తెలంగాణ వీణ/అత్తాపూర్:** అత్తాపూర్‌లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో న ఇన్వెస్టిచర్ వేడుక ఘనంగా జరిగింది. ఎన్నికైన హెడ్ ??బాయ్, హెడ్ గర్ల్, నాలుగు సభల కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు – డైమండ్, రూబీ, ఎమరాల్డ్, సఫైర్‌లతో పాటు క్లబ్ కెప్టెన్‌లతో ప్రిన్సిపాల్ అన్నపూర్ణ ప్రమాణం చేయించారు. ముఖ్య అతిథి విశాలారెడ్డి (మిల్లెట్ బ్యాంక్ వ్యవస్థాపకురాలు), గౌరవ అతిథి డాక్టర్ నిదా ఫాతిమా (పోషకాహార నిపుణులు), విశిష్ట అతిథిగా రాజేంద్రనగర్ పీసీ సత్యనారాయణ విద్యార్థి పరిషత్ బాడీని గౌరవించారు.గార్డ్ ఆఫ్ హానర్ తరువాత మార్చ్ ఫాస్ట్, ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. అతిథులు విద్యార్థి పరిషత్‌ను అభినందించారు. అలాగే పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని, వారి కలలను అనుసరించాలని ప్రోత్సహించారు. అతిథులు మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినడం వల్ల కలిగే ప్రయోజనాలను, భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండటానికి ఎంత ముఖ్యమో కూడా వివరించారు. ఎన్నికైన విద్యార్థి కౌన్సిల్ సభ్యుల తల్లిదండ్రులను కూడా ఇన్వెస్టిచర్ వేడుకకు ఆహ్వానించారు. అన్నింటికీ మించి అత్తాపూర్‌లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌కి ఇది రెడ్ లెటర్ డే.



## ధర్మ సమాజ్ పార్టీ (డిఎస్‌పి) జిల్లా మహాసభ వాయిదా

**- ధర్మ సమాజ్ పార్టీ (డిఎస్‌పి) జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు**



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా ఈనెల 28వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా మహాసభని జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న విస్తార వర్షాల దృష్ట్యా వాయిదా వేస్తున్నట్లు ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు తెలిపారు.ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా శాఖ ప్రారంభించబడి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా ఈనెల 28వ తేదీన జిల్లా మహాసభని నిర్వహించాలని గతంలో తీసుకున్న నిర్ణయాన్ని గత పది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తారమైన వర్షాలు కురుస్తున్నందున సభని తాత్కాలికంగా వాయిదా వేయడం జరుగుతుంది. తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దీపక్,ఉపాధ్యక్షులు రవి,మండల నాయకులు శ్రీకాంత్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ రాజు జన్మదిన వేడుకలు





**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:**సిద్దిపేట జిల్లా జగదేవ పూర్ గ్రామ అభివృద్ధి సంక్షేమంతో పాటు, ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పని చేస్తున్న శ్రామికుడు జన హృదయ నేత ధర్మారం గ్రామ సర్పంచ్,కొరవి కృష్ణ స్వామి జిల్లా అధ్యక్షులు పిట్టల రాజు ముదిరాజ్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింలు పేర్కొన్నారు. శనివారం ఆయన జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి శాలువతో సన్మానించిజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు రతన్, దాసు పరమేశ్వర్, రాము, అనిల్, రాము, వినోద్. తదితరులు ఉన్నారు.

## మహిళ సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**- రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు మహిళలు సిద్ధంగా ఉండాలి - కాంగ్రెస్ జిల్లా నాయకురాలు వంగ జయరెడ్డి**

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా చేర్యాల మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు వంగ జయరెడ్డి అన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపాలిటీ ఎన్నికల్లో మహిళలు సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమపథకాలు మహిళల పేరిట అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని, మహిళలు రాజకీయల్లో రాణించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మహిళా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.



# రామ నామమే శాశ్వతం లిఖించి, తరించండి

**- అద్దాల మందిరం వద్ద శ్రీరామునికి సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అభిషేకాలు**

**తెలంగాణ వీణ/సిద్దిపేట్ జిల్లా:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆషాడ మాస సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో లక్షలాది భక్తులు లిఖించినటువంటి రామ నామాలతో అద్దాల మందిరంలో కొలువైన సీతారాములకు లిఖిత రామ నామాలతో ప్రత్యేకంగా అభిషేకించారు సంస్థ అధ్యక్షులు భక్తిరత్న రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయి. అలాంటి నామాన్ని ప్రతి ఒక్కరు లిఖించాలన్నారు. యువతీ, యువకులు, వృద్దులు చదువు రాని సైతం కోట్లాది సంఖ్యలో రామ నామాన్ని లిఖించి తరిస్తున్నారన్నారు. చివరికి తోడుండేది రామ నామం ఒక్కటే అన్నారు.రాముడు ధర్మానికి ప్రతిరూపం, రామరాజ్యం సంక్షేమానికి ప్రతిబింబం, రామనామం వేదాల సారం, రామ తత్వమే మానవత్వం అన్నారు. రామకోటి వ్రాయాలనే వారికి రామకోటి పుస్తకాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.






# ఘనంగా ముగిసిన మహిషాసుర మర్ధిని అమ్మవారి జాతర

**- అమ్మవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు**

**- నేత్ర పర్వంగా కొనసాగిన జాతర**

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో శ్రీ మహిషాసుర మర్ధిని ( పార్వతి దేవి )అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా ముగిశాయి మహిషాసుర మర్ధిని అమ్మవారిని దర్శించుకున్న బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బీవీ రావు పంతులు మాట్లాడుతూ పురాతన దేవాలయం మహిషాసుర మర్ధిని అమ్మవారి ఆలయం దాదాపు 500 సంవత్సరాల పూర్వం బెజగామలో వెలిసిన అమ్మవారు, కొలిచిన కొంగుబంగారంగా విరాజిల్లుతుంది, భారతదేశంలో మొదటి ఆలయం మహిషాసుర అమ్మవారి దేవాలయం కర్ణాటక రాష్ట్రం మైసూరులో, రెండవ దేవాలయం తెలంగాణ రాష్ట్రం లోని గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో కొలువైందని, గతంలో



కాకతీయ మహారాజులు పాలించిన సమయంలో మహిషాసుర మర్ధిని అమ్మవారి ఆలయం నిర్మించారని,ఇటీవల ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇంకా ఆలయ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని, ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక



పూజలు నిర్వహిస్తూ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని, అమ్మవారిని దర్శిస్తే కోరిన కోరికలు నెరవేరుతయని ప్రజల విశ్వాసం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పురోహితులు వెంకటేశం శర్మ,అశోక్ శర్మ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# భారతరత్న, భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కాలం వర్ధంతి వేడుకలు

**- పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన సామజిక కార్యకర్త పిడిశెట్టి రాజు**

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ భార్గవాపురం నియోజకవర్గం కోహెడ మండలం భారతరత్న, భారతదేశ 11వ, రాష్ట్రపతి డాక్టర్ ఏ పీ జే అబ్దుల్ కాలాం 9వ, వర్ధంతి వేడుకలు శాఖ గ్రంథాలయంలో ప్రముఖ సామజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ప్రయివేటు హాస్పిటల్ లోని రోగులకు పండ్లు బ్రేడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అబ్దుల్ కలాం 1931లో అక్టోబరు 15 న, తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో, ఒక తమిళ ఉమ్మడి ముస్లిం కుటుంబంలో జన్మించారు. విద్యార్థులకు గొప్ప ప్రేరణ అందించినందుకు ఐక్యరాజ్యసమితి కలాం జన్మదినాన్ని (అక్టోబర్ 15) 'వరల్డ్ స్టూడెంట్స్ డే' గా ప్రకటించింది. కలాం పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులబ్దిన్ అబ్దుల్ కలాం. తండ్రి జైనులబ్దిన్ మరకాయర్ ఒక పడవ యజమాని తల్లి ఆషియమ్మ గృహిణి అబ్దుల్ కలాం జీవిత చరిత్రను తెలుసుకోవాలంటే రామేశ్వరం నుండి రాష్ట్రపతి భవన్ వరకు, సెయింట్ జోసెఫ్ కాలేజీ నుండి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా వరకు, పేపర్ బాయ్ నుండి 'భారతరత్న ' వరకు చాల విషయాలు స్మరించుకోవాలి. కలాంను మీకు ఎలా పరిచయం చేయాలి, ఏరోస్పేస్ శాస్త్రవేత్తగా,దార్శనికత కలిగిన లీడరుగా, భారతరత్న విజేతగా లేక యువతను దిశా నిర్దేశించిన రచయితగానా వీటన్నింటి కంటే కలాంలో నాకు ఒక గొప్ప మానవతావాది కనిపిస్తారు. కలాం మనిషిని ఎరిగిన మనిషి.మనిషి మూలాలకు కట్టుబడిన మనిషి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అధ్యక్షుడుగా ఉన్న సమయంలో కూడా, ఆయన రామేశ్వరం నాటి కలాంనే కనిపించారు. జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శం అని రాజు



పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రంథ పాలకులు చిట్యాల బాలరాజు, పెరియాల లక్ష్మి కాంతారావు, సామజిక కార్యకర్తలు ఎత్తి మహేష్ జీపి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ ఆలయ బందోబస్తును పర్యవేక్షించిన పోలీసు అధికారులు..

**తెలంగాణ వీణ,మల్కాజిగిరి:** మల్కాజ్గిరి డివిజన్లోని సఫిల్గుడా మినీ ట్యాంక్ బండ్ పైన ఉన్న కట్ట మైసమ్మ గుడి బందోబస్తుని కుషాయిగూడ ఏసీపీ మహేష్ , నేరెడ్ మెట్ సీఐ సందీప్ కుమార్, మల్కాజిగిరి అదనపు సీఐ ట్రాఫిక్ మల్లేష్ , ఎస్ ఐ రమేష్ లతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏసిపి మహేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఆటంకాలు కలగకుండా ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలని అన్నారు. అనంతరం ఆదివారం కృపా కాంప్లెక్స్ లో జరిగే ఫలహార బండి ఊరేగింపుకి పోలీస్ అధికారులను ఆహ్వానించిన ఉదారి సత్యనారాయణ యాదవ్. ఈ కార్యక్రమంలో మండల రాధాకృష్ణ యాదవ్, ఉదారి సత్యనారాయణ యాదవ్, పూలపల్లి లక్ష్మణ్ ,బాలు గౌడ్, చిన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## వంజరి సంఘం వార్షికోత్సవం సందర్భంగా పూజలు నిర్వహించిన సంఘం సభ్యులు

**తెలంగాణ వీణ/తార్నాక:** తెలంగాణ వంజరి సంఘం వార్షికోత్సవం సందర్భంగా తార్నాక లోని వంజరి సంఘం భవనంలో గణపతి హోమం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అనంతరం దాతలు సహకారంతో ప్రతి ఏటా నిర్వహించే నోట్ బుక్స్ పంపిన ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వంజరి సంఘం అధ్యక్షుడు కాలేరు నరేష్, ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేష్, కోశాధికారి కాలేరు అమరేందర్, కార్యనిర్వాహక కార్యదర్శి కరిపే ప్రవీణ్, సాల్వేరు ముత్తయ్య, కాలేరు సురేందర్ కాలేరు విశ్వనాథం, సారంగ నరసింహారావు, విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
ఆదివారం 28 జూలై 2024

# క్రీడలు





## శ్రీలంక 170 ఆలౌట్.. తొలి టీ-20లో భారత్ ఘన విజయం

IND vs SL: కొత్త కోచ్-కెప్టెన్ ద్వయం సూర్యకుమార్ యాదవ్, గౌతమ్ గంభీర్ నేతృత్వంలో భారత్ విజయభేరీ మోగించింది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా శ్రీలంకతో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 43 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.26 బంతుల్లో 58 పరుగులతో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విధ్వంసక ఇన్నింగ్స్‌తో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 213 పరుగుల భారీ స్కోరు సాధించింది. జవాబుగా, శ్రీలంక పూర్తి శక్తితో పోరాడింది. అయితే చివరి ఓవర్లలో దాని బ్యాట్స్‌మెన్ ఒత్తిడిని తట్టుకోలేక 19.2 ఓవర్లలో 170 పరుగులకు ఆలౌటైంది. శ్రీలంక ఓపెనర్లు పాతుమ్ నిస్సాంక(79), కుశాల్ మెండిస్(45) దూకుడుతో ఆ జట్టు ఓ దశలో విజయం వైపు దూసుకెళ్లింది. కానీ వీరిద్దరూ ఔటయ్యాక మిడిలార్డర్ కుప్పకూలడంతో మ్యాచ్ భారత్ వైపు తిరిగింది. తొలి మ్యాచ్‌లో భారత్ విజయం సాధించి.. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. భారత బౌలర్లలో రియాన్ పరాగ్ 3 వికెట్లు తీయగా.. అర్షదీప్, అక్షర్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. సిరాజ్, రవి బిష్ణోయ్ తలో వికెట్ పడగొట్టారు.తొలుత టాస్ గెలిచి శ్రీలంక బౌలింగ్ ఎంచుకోగా.. భారత్ బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి భారత్ 213 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (40), శుభ్‌మన్ గిల్ (34) శుభారంభం అందించగా.. తర్వాత వచ్చిన సూర్యకుమార్ యాదవ్ (58), రిషభ్ పంత్ (49) కూడా దంచికొట్టారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్ జోడీ కూడా దూకుడుగా ఆడుతూ స్కోరుబోర్డును పరుగులు తీయించింది. సూర్యకుమార్ 26 బంతుల్లో 8 ఫోర్లు, సిక్సులతో 58 పరుగులు చేశాడు. పంత్ కూడా ధాటిగా ఆడుతూ 33 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్సుతో 49 పరుగులు చేశాడు. సూర్యకుమార్, పంత్, హార్దిక్ పాండ్యా (9), రియాన్ పరాగ్ (7) పతిరణ బౌలింగ్ లోనే అవుటయ్యారు. శ్రీలంక బౌలర్లలో పతిరణ 4, అసిత ఫెర్నాండో, దిల్షాన్ మధుశంక, హసరంగ తలో వికెట్ పడగొట్టారు.

## స్మిత్ తొలి సెంచరీ మిస్.. ఇంగ్లండ్‌కు స్వల్ప ఆధిక్యం



ఎడ్జ్ బాస్టన్‌లో జరుగుతున్న మూడో టెస్టులో ఇంగ్లండ్ ఆలౌటయ్యింది. తొలి ఇన్నింగ్స్‌లో నలుగురు అర్ధ శతకాలతో చెలరేగగా స్వల్ప ఆధిక్యం సాధించింది. యువకెరటం జేమీ స్మిత్(95) తొలి సెంచరీ చేజార్చుకోగా.. జో రూట్(87), క్రిస్ వోక్స్(62), కెప్టెన్ బెన్ స్టోక్స్(54)లు హాఫ్ సెంచరీలతో రాణించారు.అయితే.. కరీబియన్ బౌలర్లు అల్జారీ జోసెఫ్(4/122), షమర్ జోసెఫ్(3/79)ల విజృంభణతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 376 రన్స్‌కు కుప్పకూలింది. దాంతో, స్టోక్స్ బృందానికి 94 పరుగుల ఆధిక్యం లభించింది.అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 282 పరుగులు చేసింది. ఓపెనర్, కెప్టెన్ క్రెగ్ బ్రాత్‌వైట్(61), ఆల్‌రౌండర్ జేషన్ హోల్డర్(59)లు అర్ధ శతకాలతో మెరవగా.. వికెట్ కీపర్ జోషువా డిసిల్వా(49) మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఇంగ్లండ్ బౌలర్లలో గస్ అట్కిన్సన్(4/67), క్రిస్ వోక్స్(3/69)లు చెలరేగడంతో విండీస్ టెయిలెండర్లు చేతులెత్తేశారు.

## పీవీ సింధు కట్టిన చీరపై వివాదం



2024 పారిస్ ఒలింపిక్స్ ప్రారంభోత్సవ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమైనా సంగతి తెలిసిందే. ఈ వేడుకలకు క్రీడాకారులు మాత్రమే కాదు సినీ , రాజకీయ, బిజినెస్ ప్రముఖులు సైతం హాజరై సందడి చేసారు.అయితే ప్రారంభోత్సవ వేడుకల్లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ధరించిన చీర ఆమెను వివాదంలో పడేసింది. ఫ్లాగ్ బేరర్‌గా వ్యవహరించే అరుదైన గౌరవాన్నిసింధు అందుకుంది. ఈ క్రమంలో సింధు భారత సంప్రదాయ చీరలో ఆకట్టుకుంది. తెలుపు రంగుపై త్రివర్ణ పతాకంలోని మరో రెండు వర్ణాలతో రూపొందించిన చీరను ధరించి చూపరులను కట్టిపడేసింది. అలానే భారత పతాకాన్ని చేతబూని భారత అథ్లెట్ల బృందానికి నాయకత్వం వహించింది.తన జీవితంలో ఇంతకన్నా గొప్ప గౌరవం మరేదీ లేదంటూ హర్షం వ్యక్తం చేసింది. అయితే సింధు ధరించిన చీరపై కొంతమంది విమర్శలు చేస్తున్నారు. తరుణ తహిలియానీ డిజైన్ చేసిన ఈ డ్రెస్‌లు చాలా చీప్‌గా ఉన్నాయంటూ బెంగళూరుకు చెందిన రచయిత డాక్టర్ నందితా అయ్యర్ పోస్ట్ పెట్టారు. మీరు డిజైన్ చేసిన ఈ వేడుకల యూనిఫామ్‌ల కన్నా మెరుగైన చీరలు రూ.200లకు ముంబయి వీధుల్లో నేను చూశాను. చౌకైన పాలిస్టర్, ఇకత్ ప్రింట్((!!!)తో దారుణంగా ఉందంటూ విమర్శించారు. పలువురు నెటిజన్స్ సైతం తరుణ తహిలియానీ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటె బ్యాడ్మింటన్ డబుల్స్? గ్రూప్ స్టేజ్?లో భారత్ శుభారంభం పలికింది. 21-17, 21-14 తేడాతో సాత్విక్- చిరాగ్ విజయం సాధించారు. ఇక జులై 29న గ్రూప్ స్టేజ్?లో సాత్విక్- చిరాగ్ రెండో మ్యాచ్? ఆడనున్నారు. ఈ ఒలింపిక్ క్రీడలు జులై 27 నుంచి ఆగస్టు 11 దాకా జరగనున్నాయి. ఈ క్రీడల్లో 180ం దేశాల నుంచి 10వేలకుపైగా అథ్లెట్లు పాల్గొంటున్నారు. భారత్ నుంచి 117 మంది అథ్లెట్లు ఆయా క్రీడాంశాల్లో పోటీ పడనున్నారు.

## భారతదేశ ఒలింపిక్ ఆకాంక్షలకు చిహ్నం ఇండియా హౌస్: నీతా అంబానీ




పారిస్ ఒలింపిక్స్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తూ, మెరుస్తున్న ఓపెనింగ్ సెరెమనీతో ప్రారంభమైన ఒక రోజు తర్వాత, ఒలింపిక్స్‌లో భారతదేశం మొట్టమొదటి కంట్రీ హౌస్ అయిన ఇండియా హౌస్ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి IOC అధికారులు, నిర్వాహకులతో పాటు, భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ ప్రముఖులలో కొందరు హాజరయ్యారు.ఐఓసి సభ్యురాలు, రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్‌పర్సన్ శ్రీమతి నీతా ఎం అంబానీ భారతీయ సంప్రదాయ వేడుకలో దీపం వెలిగించి, ఇండియా హౌస్‌ని ప్రారంభించారు. ఇదే చిరస్మరణీయమైన, మరపురాని కార్యక్రమంగా నిలిచింది. ప్రారంభ వేడుకల్లో IOC కమిటీ సభ్యుడు సెర్ మియాంగ్ NG, భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు ఉష, ఫ్రాన్స్‌లో భారత రాయబారి జావేద్ అష్రఫ్, బీసీసీఐ (బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇండియా) గౌరవ కార్యదర్శి జే షా, ఒలింపిక్ బంగారు పతక విజేత అభినవ్ బింద్రా పాల్గొన్నారు. IOAతో భాగస్వామ్యంలో భాగంగా రిలయన్స్ ఫౌండేషన్ రూపొందించిన ఇండియా హౌస్ ప్రారంభోత్సవంలో సభ్యురాలు, రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి నీతా అంబానీ, కమిటీ సభ్యుడు సెర్ మియాంగ్ , భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు ఉష, ఫ్రాన్స్‌లో భారత రాయబారి . జావేద్ అష్రఫ్, బీసీసీఐ (బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇండియా) గౌరవ కార్యదర్శి జే షా, ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్ అభినవ్ బింద్రా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీతా అంబానీ మాట్లాడుతూ, “ఒలింపిక్స్ చరిత్రలో మొట్టమొదటి ఇండియా హౌస్‌కు స్వాగతం. ఈ రోజు మనం 1.4 మిలియన్ల మంది భారతీయులకు చెందిన ఒక కలకి తలుపులు తెరిచేందుకు పారిస్ ఒలింపిక్ క్రీడల్లో కలిశాము. భారతదేశాన్ని ఒలింపిక్స్‌కు తీసుకురావాలనేది కల, ఒలింపిక్స్‌ను భారత్‌కు తీసుకురావాలనేది మా ఉమ్మడి కల. ప్రారంభమైన ఇండియా హౌస్, భారతదేశానికి పొటెన్షియల్ టిప్పింగ్ పాయింట్, “ఏథెన్స్‌లో మొట్టమొదట వెలిగించిన జ్వాల, మన ప్రాచీన భూమి అయిన భారతదేశంలో వెలిగించే సమయం ఇది. ఒలింపిక్ క్రీడలకు భారత్ ఆతిథ్యం ఇచ్చే రోజు ఎంతో దూరంలో లేదు. ఇండియా హౌస్ ప్రారంభోత్సవంలో ఇది మా సమిష్టి సంకల్పం కావచ్చు” అని తెలిపారు.ఇండియా హౌస్ ప్రాముఖ్యతను స్పృశిస్తూ, శ్రీమతి అంబానీ, “ఇండియా హౌస్‌ని భారతదేశ ఒలింపిక్ ఆకాంక్షలకు చిహ్నంగా భావించవచ్చు. ఇది ఇంటి నుంచి దూరంగా ఉంటున్న మన అథ్లెట్లకు, వారిని గౌరవించే, వారి స్ఫూర్తికి వందనం, వారి విజయాలను జరుపుకునే స్థలంగా మారాలని మేము ఆశిస్తున్నాము. ఇండియా హౌస్ గమ్యస్థానం కాదు, ఇది భారతదేశానికి కొత్త ప్రారంభం” అని వివరించారు.పారిస్‌లోని ఇండియా హౌస్ ప్రారంభోత్సవం సందర్భంగా సభ్యురాలు మరియు రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి నీతా అంబానీ శనివారం పారిస్‌లో ప్రార్థనలు చేశారు.పారిస్‌లోని ప్రతి ఒక్కరికీ ఒలింపిక్స్‌కు ఆహ్వానం పలుకుతూ శ్రీమతి అంబానీ ఇలా అన్నారు, “ఇండియా హౌస్‌లో, పారిస్ నడిబొడ్డున భారతదేశ అందం, వైవిధ్యం, గొప్ప వారసత్వాన్ని అనుభవించడానికి ప్రపంచాన్ని మేము స్వాగతిస్తున్నాము” అని తెలిపారు.ఇండియా హౌస్ ప్రారంభోత్సవంలో ప్రముఖ బాలీవుడ్ గాయకుడు షాన్ సమక్షంలో జరిగింది. ఆయన తన మోస్ట్ పాపులర్ సిగ్నేచర్ బాలీవుడ్ ట్రాక్స్‌తో.. భారీగా అభిమానులను సంపాదించుకున్నారు. నిజమైన భారత దేశ రుచిని చూపించి, ప్రేక్షకులు మరింత కోరుకునేలా చేశారు.సందర్శకులను ధోల్ పల్సటింగ్ బీట్‌లతో స్వాగతించారు, ఇది భారతదేశ ధ్వనికి పర్యాయపదంగా ఉంటుంది, ఆ తర్వాత ముంబైకి చెందిన దృష్టి లోపం ఉన్న పిల్లలను కలిగి ఉన్న బృందం ద్వారా భారతీయ సాంప్రదాయ క్రీడ మల్లకాహంబ్‌తో స్ఫూర్తిదాయక ప్రదర్శన ఇప్పించారు. ఇండియా హౌస్‌లో నీతా ముకేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ద్వారా నిర్వహించే రోజువారీ కార్యక్రమాలతో పాటూ, కొన్ని ప్రత్యేక ఈవెంట్‌లు ఉంటాయి, అలాగే ప్యానెల్ చర్చలు, పతకాల విజయాల వేడుకలు, ఎక్స్‌క్లూజివ్ వాచ్ పార్టీలు, దిగ్గజ భారతీయ అథ్లెట్‌లతో సమావేశాలు, వారికి శుభాకాంక్షలు ఉంటాయి.ఇండియా హౌస్ పార్క్ ఆఫ్ నేషన్స్‌లోని పార్క్ డి లా విల్లెట్ దగ్గర ఉంది, జూలై 27 నుంచి ఆగస్టు 11 వరకు ఒలింపిక్ క్రీడల సందర్భంగా స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11 నుంచి రాత్రి 11 గంటల వరకు సందర్శకులకు తెరిచి ఉంటుంది. ఒక వ్యక్తికి టిక్కెట్‌లు ఆ5. టికెట్లు అందుబాటులో ఉన్నాయి: https://tickets.myindiahouse.in/ %ఇండియా హౌస్:ఇండియా హౌస్ - పారిస్ ఒలింపిక్స్ 2024లో భారతదేశం వేడుకలు జరుపుకునే వేదిక. (టిక్కెట్‌లు ఇక్కడ కొనుక్కోవచ్చు)ఇండియా హౌస్, (ఐకానిక్ పార్క్ డి లా విల్లెట్‌లో ఉంది), పారిస్ ఒలింపిక్స్ 2024 సమయంలో ఒలింపిక్ క్రీడల చరిత్రలో మొట్టమొదటి ఇండియా హౌస్‌గా చరిత్రాత్మక మైలురాయిని ఇది చేరుకుంది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ వారి భాగస్వామ్యంలో, రిలయన్స్ ఫౌండేషన్ దీన్ని రూపొందించింది. ఇది భారతీయ సంస్కృతి, కళలు, క్రీడలు, సాంకేతికత, గ్యాస్ట్రోనమీలో లీనమయ్యే అనుభవాన్ని అందిస్తుంది. ఇది భారతదేశ గొప్ప వారసత్వాన్ని ప్రపంచానికి ప్రత్యేకమైన, సమగ్రమైన ప్రదర్శనను అందిస్తుంది.అభిమానులు యోగా సెషన్‌లు, సాంస్కృతిక వర్క్‌షాప్‌లలో పాల్గొనవచ్చు, సాంప్రదాయ భారతీయ చేతిపనులను కనుగొనవచ్చు. ఉత్తేజకరమైన వాచ్ పార్టీల కోసం చేరవచ్చు. గ్లోబల్ డెబ్యూ చేస్తూ, నీతా ముకేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ప్రత్యేకంగా భారతదేశ థీమ్‌తో కూడిన ప్రయోగాత్మక కార్యక్రమాలు, సంగీతం, నృత్య వినోదాన్ని అందిస్తూ, ప్రపంచానికి భారతదేశ శక్తిమంతమైన, సుసంపన్నమైన, మరపురాని ప్రదర్శనను ఇస్తుంది. ఇండియా హౌస్ కమ్యూనిటీ, నేషనల్ ప్రైడ్‌ని పెంపొందించడానికి, మన క్రీడా ఆశయాలను ప్రదర్శించడానికీ, పారిస్ ఒలింపిక్స్ 2024లో తప్పనిసరిగా సందర్శించాల్సిన గమ్యస్థానంగా మార్చడానికి ఇది ఇంకతమైంది.



## అతనితో కీర్తి సురేశ్ పెళ్లి.. ఫుల్ క్లారిటీ ఇచ్చేసిందిగా..



తారలపై పెళ్లి రూమర్లు రావడం ఇప్పుడు పరిపాటిగా మారిపోయింది. చాలా మంది వీటిని లైట్ తీసుకుంటారు. అయితే పదే పదే ఇలాంటి రూమర్లు వస్తే మాత్రం రియాక్ట్ అవ్వక తప్పడం లేదు.ప్రముఖ టాలీవుడ్ హీరోయిన్ కీర్తి సురేశ్ ది ప్రస్తుతం అలాంటి పరిస్థితనే ఎదుర్కొంటోంది.తారలపై పెళ్లి రూమర్లు రావడం ఇప్పుడు పరిపాటిగా మారిపోయింది. చాలా మంది వీటిని లైట్ తీసుకుంటారు. అయితే పదే పదే ఇలాంటి రూమర్లు వస్తే మాత్రం రియాక్ట్ అవ్వక తప్పడం లేదు. ప్రముఖ టాలీవుడ్ హీరోయిన్ కీర్తి సురేశ్ ది ప్రస్తుతం అలాంటి పరిస్థితనే ఎదుర్కొంటోంది.తెలుగు, తమిళంతో పాటు ఇప్పుడు బాలీవుడ్ పై కూడా ఫుల్ ఫోకస్ పెట్టింది కీర్తి సురేశ్. హిందీలో లు చేస్తూ అక్కడే బిజీ బిజీగా ఉంటోంది.కీర్తి సురేశ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం రఘు తాత. డైరెక్టర్ సుమన్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీని ప్రతిష్ఠాత్మక హొంబలే ఫిల్మ్స్ బ్యానర్ నిర్మించింది.ల సంగతి పక్కన పెడితే.. ఈ మధ్యన కీర్తి సురేశ్ పెళ్లి పలు సార్లు తెరమీదకు వస్తున్నాయి. తన చిన్ననాటి స్నేహితుడితో పెళ్లిపీటలెక్కనుందని లేటెస్ట్ రూమర్.తాజాగా వీటిపై స్పందించిన కీర్తి సురేశ్.. 'నాపై వచ్చే రూమర్స్ పై ప్రతిసారి క్లారిటీ ఇస్తుంటే అదే నిజమనుకుంటారు. అందుకే వాటిపై నేను రియాక్ట్ కాను. కేవలం నా ల ఎంపిక.. నటనపై విమర్శలు చేస్తే తప్పకుండా స్వీకరిస్తాను' అని చెప్పుకొచ్చింది.'ఇక నా వ్యక్తిగత జీవితం.. ఫ్యామిలీ గురించి ఎవరైనా కామెంట్స్ చేసినా అస్సలు పట్టించుకోను.. వాళ్ల వ్యక్తిగత కారణాలతో చేసే కామెంట్స్ సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం నాకు లేదు' అంటూ తన పెళ్లి వార్తలను కొట్టిపారేసింది కీర్తి సురేశ్.






## 'మహారాజ' ఆ ట్విస్ట్‌కు 'దిమ్మతిరిగి మబ్బులు మెరిసిపోతాయి'..





విజయ్ సేతుపతి హీరోగా నటించిన 'మహారాజ' మరో 'సర్పయాగం'అని ప్రముఖ సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ అన్నారు.కొత్త సినిమాలను విశ్లేషిస్తూ అందులోని అంశాలపై అభిప్రాయాన్ని 'పరుచూరి పలుకులు' పేరుతో యూట్యూబ్ ఛానల్ వేదికగా పంచుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా 'మహారాజ' గురించి మాట్లాడారు.''ఈ సినిమాని నేను చూశా. మంచి ఫీల్‌గుడ్ మూవీ. నా మనసుకి మరో 'సర్పయాగం'లా అనిపించింది. పూర్తిగా అదేనని చెప్పలేను కానీ, స్క్రీన్‌ప్లే, పాత్రలన్నింటికీ దగ్గర పోలికలున్నాయి. సాధారణంగా సస్పెన్స్, సెంటిమెంట్ ఒక ఒరలో ఇమడవు. ఇది స్క్రీన్‌ప్లే సిద్ధాంతం. కానీ, ఈ చిత్రంలో సస్పెన్స్‌ని భాగాలుగా విడదీసి మధ్యలో సెంటిమెంట్‌ని తీసుకొచ్చి నిథిలన్ స్వామినాథన్ చాలా అద్భుతంగా తెరకెక్కించారు. విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో నటించగా, అనురాగ్ కశ్యప్, మమతా మోహన్‌దాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో మరో ముఖ్యమైన వ్యక్తి భారతీరాజా. ఆయన్ని తెరమీద చూడగానే నమస్కారం పెట్టుకున్నా. ఎందుకంటే ఆయనతో అద్భుతమైన సినిమా ప్లాన్ చేసి చేయలేకపోయాం.విలన్ భార్య పాత్ర బాగా డిజైన్ చేశారు. అయితే ఇక్కడ దర్శకుడు సర్పయాగానికి కాస్త భిన్నంగా, జరిగిన అన్యాయం తన కూతురికి కాదు ప్రతినాయకుడి కూతురికి అన్న ట్విస్ట్‌కి 'దిమ్మతిరిగి మబ్బులు మెరిసిపోతాయి'. 'కూతురు కానీ కూతురు కోసం హీరో ఇంత చేశాడా అనేదే ఈ సినిమాకి కొత్త పాయింట్'. ఈ సన్నివేశాలను చిత్రీకరించడానికి రచయితలు జాగ్రత్త పడ్డారు. ప్రతి సినిమాకి ట్విస్ట్‌లు, సంఘర్షణలు అవసరం. 'ప్రపంచంలో నేరం చేసినవాడు శిక్ష అనుభవించాల్సిందే' అనే నిజానికి ప్రేక్షకులందరూ కనెక్ట్ అయ్యారు. అందుకు ఈ సినిమాకి వచ్చిన కలెక్షన్లే నిదర్శనం"**ఈ సినిమా ఆయన కోసం మాత్రమే చూడాలి..** "చివరిగా విజయ్ సేతుపతి కోసమే ఈ సినిమా చూ డాలి. ఎందుకంటే.. ఇంత క్లిష్టతరమైన విషయాన్ని సినిమా మొత్తం తన భుజాల పై మోసి అద్భుతమైన నటుడిగా మళ్లీ నిరూపించుకున్నారు. ఈ చిత్రాన్ని ఇంత మంది ఆదరించారంటే ఆయన నటనతో ప్రేక్షకుల్ని నిజంగా మెప్పించారు. ఈ సినిమాలో నటించిన ప్రతీ ఒక్కరూ ప్రజల్లోకి వెళ్లిపోయి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నందుకు అభినందనలు. ఇంకా ఎవరైనా ఈ చిత్రాన్ని చూడకపోతే నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. వెంటనే చూడండి" అంటూ చెప్పుకొచ్చారు.


GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL


## క్యూట్ నెస్ ఓవర్ లోడెడ్.. ఈ క్యూటీపై అందాలకి పడని హృదయం ఉంటుందా.!

తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడిప్పుడే ఫాంలోకి వస్తున్న హీరోయిన్లలో వర్ష బొల్లమ్మ ఒకరు. ఇప్పటికే యూత్ లో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. చూసి చూడంగానే, జాను, మిడిల్ క్లాస్ మెలోడీస్, పుష్పక విమానం, స్టాండప్ రాహుల్, స్వాతిముత్యం చిత్రాల్లో నటించి మెప్పించింది.దళపతి విజయ్ హీరోగా నటించిన విజిల్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల భామ వర్ష బొల్లమ్మ, ఆతర్వాత 96 తో మెప్పించింది.తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడిప్పుడే ఫాంలోకి వస్తున్న హీరోయిన్లలో వర్ష బొల్లమ్మ ఒకరు. ఇప్పటికే యూత్ లో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంది.







GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written